
DATE: 10-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 60
పేజీలు - 08
వెల: రూ 5/-

శుక్రవారం 10 జూన్, 2022



నైరుతి రుతుపవనాల్లో జాప్యమేమీ లేదు మరో రెండురోజుల్లో పురోగమిస్తాయి 5లో



మంత్రి ఎర్రబెల్లితో సర్పంచ్‌ల సంఘంనేతల భేటీ నిధుల విడుదలపై మంత్రితో నేతల చర్చలు 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



## రాష్ట్రపతి ఎన్నికకు

# మోగిన నగారా

## జులై 18న రాష్ట్రపతి ఎన్నిక

## జులై 21న కౌంటింగ్... ఫలితాలు వెల్లడి

## ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల

- నామినేషన్లకు జూన్ 29 చివరి తేదీ
- జూన్ 30న నామినేషన్ల స్క్రుటినీ
- నామినేషన్ల విత్ డ్రాకు జులై 2వరకు గడువు

**న్యూఢిల్లీ,జూన్9:** రాష్ట్రపతి ఎన్నికకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. జులై 18న ఎన్నిక జరగనుంది. జులై 21న ఫలితాలు వెల్లడిస్తారు. నామినేషన్ల దాఖలుకు జూన్ 29 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు జులై రెండు చివరి తేదీగా నిర్ణయించారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో షెడ్యూల్‌ను సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. జులై 18న రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిర్వహించి, అదే నెల 21న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను జూన్ 15న విడుదల చేస్తామని తెలిపారు. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ జూన్ 29 అని చెప్పారు. 30 నామినేషన్లను - మిగతా 2లో

## దేశంలో మళ్లీ పెరుగుతున్న

# కరోనా కేసులు

- ఏడువేలు దాటిన పాజిటివ్ కేసుల సంఖ్య
- నాలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెరిగిన కరోనా కేసులు
- తాజా పరిస్థితిపై కేంద్రం దృష్టి
- ఐదంచెల వ్యూహంపై సూచన



**న్యూఢిల్లీ,జూన్9:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకు అధికమవుతున్నాయి. క్రమంగా పది వేలవైపు పరుగులు పెడుతున్నాయి. బుధవారం 5233 మంది పాజిటివ్‌లుగా నిర్ధారణకాగా, నేడు ఆ సంఖ్య 7240కి చేరింది. ఇది బుధవారం నాటికంటే 40 శాతం అధికమని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. తాజా కేసులతో మొత్తం బాధితులు 4,31,97,522కు చేరారు. ఇందులో 4,26,40,301 మంది కరోనా నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు 5,24,723 మంది మృతిచెందారని తెలిపింది. ఇక రోజువారీ కేసులు ఒక్కసారిగా పెరుగుతుండటంతో యాక్టివ్ కేసుల సంఖ్య కూడా క్రమంగా అధికమవుతున్నాయి. దేశంలో ప్రస్తుతం 32,498 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని పేర్కొన్నది. గత 24 గంటల్లో కరోనాకు ఎనిమిది మంది బలవగా, 3591 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకుని డిశ్చార్జీ అయ్యారని తెలిపింది. కొత్తగా నమోదైన కేసుల్లో సగానికిపైగా రెండు రాష్ట్రాల్లోనే ఉన్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో 2701 కేసులు ఉండగా, కేరళలో 2271, ఢిల్లీలో 564, కర్ణాటకలో 376, హర్యానాలో 247 చొప్పున - మిగతా 2లో

## గవర్నర్‌కన్నా.. కెసిఆర్‌కే

# మోడీ ప్రాధాన్యం

### బీజేపీ, టీఆర్ఎస్‌లది అత్తాకోడళ్ల పంచాయితీ లాంటిదే

- వారిద్దరూ ఒకేగూటి పక్షులే
- రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు
- సత్వరమే అఖిలపక్షంతో చర్చించాలి
- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ లేఖ



**హైదరాబాద్,జూన్9:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గవర్నర్ ఎన్ని చెప్పినా.. చివరకు ఆయన వినేది కేసీఆర్ మాటలేనని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ ,అమిత్ షా కేసీఆర్ చేతిలో ఉన్నారని ఆయన చెప్పారు. గురువారం ఉదయం మీడియాతో చిట్ చాట్ చేసిన రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సెక్షన్ 8 ప్రకారం జంట నగరాలలో గవర్నర్‌కు సర్వాధికారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే పరిపాలనను కూడా చేతిలోకి తీసుకోవచ్చని కామెంట్ చేశారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయి. వాళ్లది అత్తా కోడళ్ల పంచాయతీ. తెలంగాణ రాష్ట్రం ఎఫ్ఆర్బీఎం పరిమితికి మించి అప్పులు చేసిందన్న బీజేపీ.. రూ.4వేల కోట్ల అప్పు ఎలా ఇచ్చిందన్నారు. జరగబోయే రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మోడీ చెప్పినట్లు కేసీఆర్ వింటాడు. కేసీఆర్ సొంత అభ్యర్థిని పెట్టి రాష్ట్రపతి ఎన్నికలకు పోతేనే మోడీని వ్యతిరేకించినట్లని రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ కు అధికారంతో పాటు బాధ్యత ఉంటుంది.. బాధ్యత తీసుకున్నప్పుడు, రాజ్యాంగం తన పని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో క్రియాశీలక ప్రభుత్వం లేదని.. ప్రజలు క్రియాశీలక ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని - మిగతా 2లో

## ఎన్టీఆర్‌పై పుస్తకం రాస్తా

- ఎన్టీఆర్ అన్న మూడక్షరాలు తెలుగుజాతికి ఉత్తేజితం
- ఎన్టీఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉండేవి
- రైతుబిడ్డ,రాజకీయవేత్తగా రాణించిన మహామనిషి
- ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో జస్టిస్ ఎన్‌వి రమణ



**తిరుపతి,జూన్9:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రిటైర్డ్ అయ్యాక దివంగత నేత ఎన్టీఆర్‌పై పుస్తకం రాస్తానని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ వెల్లడించారు. తిరుపతిలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను సీజే ప్రారంభించి మాట్లాడారు. తిరుపతి ఎస్వీయూ ఆడిటోరియంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల ప్రారంభ కార్యక్రమంలో - మిగతా 2లో



# ఉద్యోగహామీ ఏమైంది?

**ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు**

**ఏటా రెండుకోట్ల ఉద్యోగహామీ ఏమయ్యింది**

- తెలంగాణలో ఇప్పటికే లక్షా 32వేల ఉద్యోగాల భర్తీ
- మరో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల
- ఉపాధి, ఉద్యోగ అవకాశాలను దెబ్బకొడుతున్న కేంద్రం
- ఉద్యోగాల భర్తీకి యువతతో కలసి కేంద్రంపై పోరాడుతాం
- మోడీ వైఖరిపై ఘాటుగా స్పందించిన మంత్రి కేటీఆర్
- ప్రధాని మోడీకి మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,జూన్9:** దేశంలోని యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల భర్తీపై ప్రధాని నరేంద్ర మోదీకి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న మోదీ.. తన హామీని నిలబెట్టుకోలేకపోయారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఇప్పటికే లక్షా 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు. మరో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను - మిగతా 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా

# మంత్రి కేటీఆర్

### బోయింగ్ చీఫ్‌తో మంత్రి చర్చలు

**న్యూఢిల్లీ,జూన్9:** ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బిజీగా గడుపుతున్నారు. గురువారం ఢిల్లీలో బోయింగ్ సంస్థ చీఫ్ స్ట్రాటజీ అధికారి మార్క్ అలెన్, బోయింగ్ ఇండియా అధ్యక్షులు సలీల్ గుప్తాతో కేటీఆర్ సమావేశమై రాష్ట్రంలో బోయింగ్ సంస్థ ఉత్పత్తులతో పాటు భవిష్యత్తులో ఇక్కడ వ్యాపారాభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. 2015లో మార్క్‌తో తాను అమెరికాలో మొదటిసారి కలిసినట్లు, అప్పటినుంచి వివిధ సందర్భాల్లో ఆయనతో సమావేశమైనట్లు ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో బోయింగ్ తయారీ యూనిట్ ఏర్పాటులో మార్క్ ఎంతగానో సహాయపడినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో

# సంచలన విషయాలు

- అరెస్ట్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు వెల్లడి
- మాయ మాటలతో కారులో ఎక్కించినట్లు గుర్తింపు
- కారులోనే అసభ్యంగా ప్రవర్తిస్తూ రేప్‌కు యత్నాలు
- దోషులను మేజర్లుగా గుర్తించాలని కోర్టుకు వినతి
- జువైనల్ జస్టిస్‌కు హైదరాబాద్ పోలీసుల విజ్ఞప్తి




**హైదరాబాద్,జూన్9:** బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే మనవడు, పాతబస్తీ ఎమ్మెల్యే కుమారుడి.. అరెస్ట్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. కార్పొరేటర్ కుమారుడే బాలికను ట్రాప్ చేశాడని నిందితులు చెబుతున్నారు. పబ్‌లో బాలిక పట్ల కార్పొరేటర్ కొడుకు అనుచితంగా ప్రవర్తించారని చెబుతున్నారు. పబ్ బయట కార్పొరేటర్ కుమారుడే మాయమాటలు చెప్పి.. బాలికను కారులో ఎక్కించా డని నిందితులు పేర్కొన్నారు. కాన్సూ బేకరీ దగ్గరికి వెళ్లేసరికి కారు ముందు సీట్లో నుంచి.. సాదుద్దీన్ వెనుక సీట్లోకి మారాడని నిందితులు పేర్కొన్నారు. బాలికపై సాదుద్దీన్ లైంగిక దాడి చేశాడు. కాన్సూ బేకరీ దగ్గర బాలికను కారులోనే కూర్చోబెట్టారు. బేకరీలో అందరూ ఫుడ్ తిని, సిగరెట్లు తాగారు. అందరం కలిసి ఇన్నోవా కారులో పబ్‌కి బయల్దేరాం. బాలిక ఫోన్, స్పెడ్స్‌ను బలవంతంగా లాక్కున్నాం. స్పెడ్స్, ఫోన్ కావాలంటే ఇన్నోవా ఎక్కాలని బెదిరించాం. కారులో ఒకరి తర్వాత ఒకరు - మిగతా 2లో

## రాజీనామా చేసే ప్రసక్తే లేదు..

### నన్నెవరూ తప్పించలేరు : వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్

**హైదరాబాద్,జూన్9:** తెలుగు రాష్ట్రాల్లో పెనుసంచలనం సృష్టించిన అమ్నీషియా పబ్ మైనర్ రేప్ కేసులో వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ మసివుల్లా కొడుకు నిందితుడిగా ఉన్న క్రమంలో వచ్చిన విమర్శలను ఆయన తేలిగ్గా కొట్టి పారేశారు. అంతేగాకుండా ఛైర్మన్ పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని తేల్చేశారు. ఈ సంఘటన జరిగినప్పట్నుంచీ ఛైర్మన్ పదవికి - మిగతా 2లో

## ప్రజానాడి



## రాష్ట్రపతి ఎన్నికకు

# మోగిన నగారా

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించనున్నారు. ఉపసంహరణ గడువుకు చివరి తేదీ జులై 2 అన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి పదవీకాలం జులై 24న ముగియనుంది. దీంతో కొత్త రాష్ట్రపతి ఎన్నిక పక్రియ వచ్చే నెల 24లోపే పూర్తి కావాల్సి ఉంటుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఏడాది ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఉంటారు. ప్రతి రాష్ట్రానికి ఎన్నికల సంఘం నుంచి... అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను పంపుతారు. పార్లమెంట్ భవనం, రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణాల్లో ఓటింగ్ పక్రియ జరుగుతుంది. పార్లమెంట్ భవనంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలలో పోలింగ్ జరగుతుందని సీఈసీ చెప్పారు. ఎన్నిలకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని వివరించారు. ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్ల మొత్తం ఓట్ల విలువ 10,86,431 అని సీఈసీ తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థిని కనీసం 50 మంది బలపరచాలని పేర్కొన్నారు. ఎలక్టోరల్ పద్ధతిలో రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. పార్లమెంట్ సభ్యులు, ఢిల్లీ, పుదుచ్చేరి సహా... అన్ని రాష్ట్రాలఎమ్మెల్యేలు ఎలక్టరోరల్ కాలేజీలో సభ్యులుగా ఉంటారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఉభయ సభల్లో నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉండదు. ఎలక్టోరల్ కాలేజీ ఓట్ల విలువ 10,98,903 కాగా 5,34,680 ఓట్లు పొందిన అభ్యర్థి రాష్ట్రపతిగా ఎన్నికవుతారు. ఎలక్టోరల్ కాలేజీలో 778 మంది ఎంపీలు, 4120 ఎమ్మెల్యేలుంటారు. ఒక్కో ఎంపీ విలువ 700. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లు ఒక్కరికి మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. ప్రస్తుత రాష్ట్రపతి పదవీకాలం జులై 24న ముగియనుంది. దీంతో కొత్త రాష్ట్రపతి ఎన్నిక పక్రియ వచ్చే నెల 24లోపే పూర్తి కావాల్సి ఉంటుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఏడాది ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఉంటారు. ప్రతి రాష్ట్రానికి ఎన్నికల సంఘం నుంచి... అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను పంపుతారు. పార్లమెంట్ భవనం, రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణాల్లో ఓటింగ్ పక్రియ జరుగుతుంది. పార్లమెంట్ భవనంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ మేరకు విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. నామినేషన్లకు జూన్ 29 చివరి తేదీ కాగా... నామినేషన్ల స్క్రుటినీ జూన్ 30న, నామినేషన్ల విత్ డ్రాకు జులై 2 వరకు కమిషన్ గడువు విధించింది. ఇక జులై 18న రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిర్వహించ నున్నారు. జులై 21న కౌంటింగ్ జరగనుంది. ప్రస్తుత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పదవీకాలం జూలై 24న ముగియనుండగా తదుపరి రాష్ట్రపతి ఎన్నిక అనివార్యం అయ్యింది. జులై 25న కొత్త రాష్ట్రపతి ఎన్నిక పక్రియ పూర్తి కావాల్సి ఉంది. రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. ఇందులో పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన సభ్యుల తో పాటు అన్ని రాష్ట్రాలు, ఢిల్లీ, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉంటారు. వీరంతా కలిసి ఓటు హక్కు ద్వారా రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు బ్యాలెట్ పేపర్లలో తమ మొదటి ఎంపిక (చాయిస్), రెండో ఎంపిక, మూడో ఎంపిక లను టిక్ చేస్తారు. మొదటి ఎంపిక ఓట్లను తొలుత లెక్కిస్తారు. మొదటి ఎంపిక ఓట్లను మెజారిటీ సంఖ్యలో పొందే రాష్ట్రపతి అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటిస్తారు. అందులో ఎవరికీ సరైన మెజారిటీ రాకపోతే.. రెండో, మూడో ఎంపిక ఓట్లను కూడా లెక్కిస్తారు.

## ఎన్టీఆర్‌పై పుస్తకం రాస్తా

మొదటిపేజీ తరువాయి..

ఆయన పాల్గొన్నారు.ఎన్టీఆర్‌కు తనకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఎన్టీఆర్ ఓ సమగ్ర సమతామూర్తి? అని కొనియాడారు. ఆయన గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని పేర్కొన్నారు. రైతు బిడ్డగా, సినిమా నటుడిగా, రాజకీయవేత్తగా రాణించారని తెలిపారు. నాడు ఎన్టీఆర్ మనిషిగా తనపై ముద్రవేయడం పట్ల గర్విస్తున్నానని వెల్లడించారు. టీడీపీని ప్రారంభించిన తొలినాళ్లలో ఎన్టీఆర్ కోసం పరోక్షంగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. సంక్షోభ సమయంలో ఆయన తరుపున వాదించడానికి కూడా ఎవ్వరూ రాలేదని అన్నారు. వ్యక్తిగత, కుటుంబ విషయాలలో ఆయనకు న్యాయ పరమైన సలహాలు ఇచ్చేవాడినని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కేంద్ర మాజీ మంత్రి, ఎన్టీఆర్ కూతురు దగ్గుబాటి పురంధేశ్వరీ అధ్యక్షతన జరిగింది. ఎన్టీఆర్ మనిషిగా ఉండడాన్ని తాను గర్విస్తున్నానని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 1983 నుంచి ఎన్టీఆర్.. మనిషిగా తనపై ముద్ర వేశారని వ్యాఖ్యనించారు. ఎన్టీఆర్ అనే 3 అక్షరాలు తెలుగుజాతికి అపూర్వ శక్తిని అందించాయని చెప్పారు. జనం నాడి తెలిసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ గురించి ఏం మాట్లాడాలన్న అంశంపై సందిగ్ధత ఉంటుందని.. ఎన్నో సదస్సుల్లో పాల్గొన్నా ఎప్పుడూ ఆ పరిస్థితి ఎదురుకాలేదని అన్నారు. ఎన్టీఆర్ స్వలాభం కోసం కాకుండా.. ప్రజా సేవకోసం పార్టీ పెట్టారని చెప్పారు. పార్టీ ప్రారంభించి నిర్విరామ కృషితో అధికారంలోకి వచ్చారని తెలిపారు. 1984 ఎన్నికల్లో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా అవతరించినా.. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు.ఎన్టీఆర్‌తో కొంత సాన్నిహిత్యం ఉందని.. 1983 నుంచి ఎన్టీఆర్.. మనిషిగా తనపై ముద్ర వేశారని అన్నారు. ఎన్టీఆర్ మనిషిగా ఉండడాన్ని తాను గర్విస్తున్నానని చెప్పారు. రాజకీయ పార్టీకి సిద్ధాంతం, క్రమశిక్షణ ఉండాలని భావించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత ఎన్టీఆర్‌పై ఓ పుస్తకం రాస్తానని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్టీఆర్‌కు గుర్తింపు కోసం అందరూ పోరాడాలని సూచించారు.

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా

## ప్రవీణ్ కుమార్

### పార్టీ అధిష్టానం నిర్ణయం

హైదరాబాద్,జూన్9:బీఎస్పీ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుటూ ప్రకటన విడుదల చేసింది. గురుకుల పాఠశాల కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఎంతో మంది విద్యార్థులు ఆయన హయాంలో డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఐటీ ప్రొఫెషనల్స్, క్రీడాకారులుగా ఎదిగారు. అనంతరం ఆయన తన పదవికి రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు. చీఫ్ కోఆర్డినేటర్ గా 'బహుజన రాజ్యాధికార యాత్ర' పేరుతో కొన్ని నెలలుగా గ్రామాల్లో తిరుగుతున్నారు. బీఎస్పీని అధికారంలోకి తీసుకురావడానికి బాగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన పనితీరుకు మెచ్చిన జాతీయం నాయకత్వం... ఆయన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. శుక్రవారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర ఇంచార్జ్, ఎంపీ రాంజీ గౌతమ్ ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

### పల్లెప్రగతితో మారిన గ్రామాల రూపురేఖలు

జనగామ,జూన్9: పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని, వస్తున్న అవార్డులే ఇందుకు నిదర్శనమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పల్లెల పురోగమిస్తేనే రాష్ట్రం బాగుంటుందని సిఎం కెసిఆర్ ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. 5వ విడత ప్లలె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. గ్రామంలో వాడవాడలా పర్యటించి పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గ్రామ సభలో అంశాల వారీగా గ్రామ పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో ట్రాక్టర్ ఎన్ని గంటలకు వస్తున్నది? సమయానికి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నదా? డంపింగ్ యార్డు వినియోగిస్తున్నారా? చెత్త ను ఎరువుగా తయారు చేస్తున్నారా? ట్రాక్టర్, చెత్త ద్వారా ఎంత ఆదాయం వస్తున్నది? వంటి వివరాలను మంత్రి ఎర్రెబల్లి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్లు హమీద్, భాస్కర్ రావు సర్పంచ్ మందుల శిరీష, తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో మళ్లీ పెరుగుతున్న

## కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

నమోదయ్యాయని వెల్లడించింది. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళ, ఢిల్లీ, కర్ణాటకలో కరోనా వ్యాప్తి, కేసుల నమోదుపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. కరోనా పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది. టెస్ట్, ట్రాక్, ట్రీట్, వ్యాక్సినేషన్, కరోనా వ్యాప్తి నియంత్రణకు అవలంబించాల్సిన పద్ధతులు వంటి ఐదంచెల వ్యూహాన్ని అనుసరించి వైరస్ వ్యాప్తిని నియంత్రించాలని సూచించింది. గురువారం దేశంలో రోజువారీ కరోనా కేసుల నమోదు 7,240కి చేరింది. ఇది బుధవారం (5,233) కంటే 40 శాతం అధికమని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. యాక్టివ్ కేసుల సంఖ్య 32,498కు పెరిగిందని, గత 24 గంటల్లో కరోనా వల్ల 8 మంది మరణించినట్లు పేర్కొంది.మరోవైపు, దేశంలో ఇప్పటి వరకు మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,31,97,522కు చేరింది. ఇందులో 4,26,40,301 మంది కరోనా నుంచి కోలుకున్నారు. ఇప్పటి వరకు 5,24,723 మంది కరోనా వల్ల మరణించినట్లు కేంద్ర గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## రాజీనామా చేసే ప్రసక్తే లేదు..

మొదటిపేజీ తరువాయి..

ఆయన అనర్హుడని.. రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు.. ఆయనతో రాజీనామా చేయించాలని హోంమంత్రి మహమూద్ అలీ కూడా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు.. రాజీనామా చేయాలని వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌కు టీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాలు కూడా జారీ చేసింది. అయితే.. తాను రాజీనామా చేసే ప్రసక్తేలేదని.. మసివుల్లా చెబుతున్నారు. తనను పదవి నుంచి ఎవరూ తప్పించలేరని వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ధీమాగా చెబుతున్నారు. ఇదిలావుంటే రేప్ కేసులో పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. రేప్ కేస్ నిందితులను ట్రయల్ సమయంలో మేజర్లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్ బోర్డ్ ను పోలీసులు కోరారు. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన తరువాత ట్రయల్ జరిగే సమయంలో ఐదుగురిని అడల్ట్‌లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్‌కు హైదరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసుల విజ్ఞప్తిపై జువైనల్ జస్టిస్ దే తుది నిర్ణయం. మైనర్ల మానసిక స్థితి, నేరం చేయడనికి వారికి ఉన్న సామర్థ్యం అన్నింటినీ పరిగణలోకి తీసుకుని జువైనల్ జస్టిస్ నిర్ణయాన్ని వెల్లడించనుంది.

### ఢిల్లీలో మద్యంపై భారీ డిస్కౌంట్లు

**ఇదే అదనుగా నోయిడాకు పెద్ద ఎత్తున అక్రమ రవాణా**

న్యూఢిల్లీ,జూన్9: దేశ రాజధాని ఢిల్లీ నుంచి శివారులోని ఉత్తర ప్రదేశ్ నోయిడాకు మద్యం భారీగా అక్రమ రవాణా జరుగుతోంది. ఢిల్లీలో లిక్కర్‌పై భారీగా డిస్కౌంట్లు ఇస్తుండటమే దీనికి కారణం. మద్యం షాపులకు రిటైల్ ధరపై గరిష్ఠంగా 40 శాతం వరకు తగ్గింపునకు ఢిల్లీ ఎక్సైజ్ విభాగం అనుమతించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో మద్యం ధరలపై 25 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు. దీంతో దేశ రాజధాని నుంచి సమీప రాష్ట్రాలకు భారీగా మద్యం అక్రమంగా రవాణా అవుతున్నది. ముఖ్యంగా ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాకు లిక్కర్ స్మగ్లింగ్ పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో నోయిడా ఎక్సైజ్ శాఖ అప్రమత్తమైంది. మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలను ముమ్మరం చేసింది. ఈ నెల 6 వరకు 20 వాహనాలను సీజ్ చేసింది. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న 45 మందిని అరెస్ట్ చేసింది. కాగా, ఢిల్లీలో మద్యంపై డిస్కౌంట్ల వల్ల అక్రమ రవాణాతోపాటు అరెస్టులు గత నెల కంటే రెట్టింపు అయ్యాయని నోయిడా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్బీ సింగ్ తెలిపారు. అలాగే స్థానికులు కూడా డబ్బులు ఆదా చేసుకునేందుకు సరిహద్దులు దాటి ఢిల్లీకి వెళ్లి మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి గౌతమ్ బుద్ధ్‌నగర్ జిల్లా మీదుగా ఉత్తరప్రదేశ్‌కు లిక్కర్ స్మగ్లింగ్ బాగా పెరిగిందని వెల్లడించారు. దీనిని అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేసినట్లు వివరించారు.

# ఉద్యోగహామీ ఏమైంది?

మొదటిపేజీ తరువాయి..

తీభర్తీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రైవేటు రంగంలో 16 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. కానీ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోగా, ఉన్న ఉపాధి ఉద్యోగ అవకాశాలపై దెబ్బ కొడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా శాశ్వతంగా లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రధానమంత్రి విఫలమయ్యారని ధ్వజమెత్తారు.

తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించే ఐటిఐఆర్ ప్రాజెక్టు రద్దు ద్వారా పెద్ద దెబ్బ కొట్టారని ఆగ్రహం వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం యువతతో కలిసి టీఆర్ఎస్ ఆందోళన చేపడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలు, అలుపెరగని ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తెలంగాణ యువత తరపున నేను కీలకమైన అంశాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ ఉద్యమానికి ప్రాతిపాదికైన నీళ్లు- నిధులు- నియామకాలు అనే కీలక అంశాల్లో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఎనిమిది సంవత్సరాలుగా మా ప్రభుత్వం అద్భుతమైన కృషి చేస్తున్నది. ముఖ్యంగా తెలంగాణ యువతకు కావాల్సిన ఉపాధి అవకాశాల కల్పన కోసం రెండంచెల వ్యూహంతో పనిచేస్తున్నాము. నూతన రాష్ట్రం అయినప్పటికీ వినూత్న, విప్లవాత్మక పారిశ్రామిక విధానాలతో లక్షల కోట్ల రూపాయలను తెలంగాణకు పెట్టుబడులుగా తెచ్చాము. త్రికరణశుద్ధిగా మేం చేస్తున్న ప్రయత్నాలతో ప్రైవేటురంగంలో సుమారు 16 లక్షల ఉపాధి అవకాశాలను యువత అందిపుచ్చుకుంది. భారత ప్రధానమంత్రి అయిన మీకు ఈ విషయంలో తగినంత సమాచారం ఉండే ఉంటుందని భావిస్తున్నాను. పారిశ్రామిక, ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న పురోగతిని మీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే పలు వేదికలపై లెక్కలేనన్ని సార్లు ప్రశంసించిన విషయం మీకు తెలిసే ఉంటుంది.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మేము, ప్రభుత్వ రంగంలోనూ ఇప్పటిదాకా సుమారు లక్షా 32 వేల ఉద్యోగాలను మేం భర్తీ చేశాము. తాజాగా మరో లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను మొదలు పెట్టి, మాది ఒట్టి మాటల ప్రభుత్వం కాదు గట్టి చేతల ప్రభుత్వమని ప్రజల చేతనే శభాష్ అనిపించుకుంటు న్నాము. ఒక రాష్ట్రంగా మాకున్న పరిమిత వనరులతోనే భారీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మా ప్రజలకు కల్పిస్తున్నామన్నారు. కాని దేశ ప్రజలకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో ప్రధానమంత్రిగా మీరు విఫలమయ్యారనే భావన నెలకొన్నది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలు, చెప్పిన మాటలను అధికారంలోకి వచ్చిన తరువాత మర్చిపోయారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎంతో గంభీరంగా మీరు మాట్లాడినదంతా ధాంబికమే అనడానికి ఎనిమిదేళ్ల మీ పాలనే నిదర్శనంగా కనిపిస్తున్నది. మీ అసమర్థ నిర్ణయాలు, అర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదు సరికదా ఉన్న ఉపాధి అవకాశాలకు గండి కొట్టారు. మీరు తీసుకున్న నోట్ల రద్దు, కరోనా లాక్ డౌన్ వంటి అనాలోచిత నిర్ణయాలతో దేశ ప్రజల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కోలుకోలేని దెబ్బ తాకిందన్నారు. ఉన్న ఉద్యోగాలు పొయి కేవలం పకోడీ ఉద్యోగాలే మిగిలాయన్నది వాస్తవం. భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విదేశీ పరిశ్రమలను దేశానికి రప్పించే విషయంలో మీకు ఒక స్పష్టమైన విధానం లేదనడానికి నాకెలాంటి సందేహం లేదని అన్నారు.. వ్యవసాయం రంగంతో పాటు, దాని తరువాత అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ టెక్స్ టైల్ రంగ అభివృద్ధిపై మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి అసలే లేదు. అందుకే పొరుగున ఉన్న చిన్న దేశాల కన్నా తక్కువమందికి ఈరంగంలో ఉపాధి లభిస్తున్నది. మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఈ రెండు రంగాలను మీరు కావాలని విస్మరించడంతోనే ఇవాళ దేశంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయన్నది నిజం. మీ ఈ విధానాల వలనే గత 45 ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్న భారత ప్రభుత్వ గణాంకాలే ఇందుకు తిరుగులేని సాక్ష్యం అంటూ విమర్శలు గుప్పించారు.

దేశానికి పెట్టుబడులను భారీగా రప్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైన మీరు, కేందప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిద్రపోతున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ఖాళీలతోపాటు పబ్లిక్ సెక్టార్ లోని అనేక కంపెనీల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తున్న మీరు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షలాది ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 16 లక్షల ఉద్యోగాలభర్తీకి ఏం చర్యలు తీసుకుంటారో వివరించండి. లేకుంటే తెలంగాణ యువతతో కలిసి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చేలా, ఉద్యోగాల భర్తీ జరిగేదాకా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో సంచలన విషయాలు

మొదటిపేజీ తరువాయి..

లైంగిక దాడి చేశాం అని నిందితులు తెలిపారు. గ్యాంగ్‌రేప్ కేసులో మైనర్లకు 4 రోజుల కస్టడీలోకి పోలీసులు తీసుకోనున్నారు. శుక్రవారం నుంచి జువైనల్ కోర్టు నిందితులను పోలీసులు విచారించేందుకు కస్టడీకి అనుమతిచ్చింది. 14వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. కస్టడీకి అనంతరం మైనర్లను జువైనల్ హోం తరలించాలని కోర్టు ఆదేశించింది. జువైనల్స్ తమ అడ్వొకేట్‌ను కలిసేందుకు కోర్టు అనుమతిచ్చింది.

ఇప్పటికే ఈ కేసులో నిందితుడు సాదుద్దీన్ మాలిక్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మైనర్లతో మాలిక్‌కు ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసులో ఆరుగురు నిందితులు కాకుండా ఇతర వ్యక్తులపైనా ఆరా తీస్తున్నారు. మైనర్లను కస్టడీకి ఇస్తే మరికొన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. తొలుత ఇద్దరు మేజర్‌లని చెప్పి.. అత్యాచార ఘటనలో పాల్గొన్న ఐదుగురిలో ఇద్దరు మేజర్‌లు.. ముగ్గురు మైనర్‌లు ఉన్నారని పోలీసులు తొలుత ప్రకటించారు. కానీ మేజర్‌లుగా ఉన్న ఇద్దరిలో ఒకరికి 18 ఏళ్లు నిండటానికి మరో నెల రోజులు మిగిలి ఉన్నాయని తెలుసుకున్న పోలీసులు అతన్ని కూడా మైనర్‌గానే పరిగణించారు. నిందితుల్లో సాదుద్దీన్ మాలిక్ ఓ టీఆర్ఎస్ నేత కుమారుడు కాగా.. ఇద్దరు మైనర్లు కూడా టీఆర్ఎస్ నేతల కుమారులని తెలిసింది. మరొకరు జీహెచ్ఎంసీ కార్పొరేటర్ కుమారుడు, ఇంకొకరు సంగారెడ్డి కార్పొరేటర్ కుమారుడు.. తాజాగా చేరిన మైనర్ మాత్రం ఓ ఎమ్మెల్యే కుమారుడు కావడం గమనార్హం. జూబ్లీహిల్స్ మైనర్ రేప్ కేసులో పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. రేప్ కేస్ నిందితులను ట్రయల్ సమయంలో మేజర్లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్ బోర్డ్ ను పోలీసులు కోరారు. చార్జ్‌షీట్ దాఖలు సమయానికి నిందితులంతా మేజర్లు అవుతారని పేర్కొన్నారు. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన తరువాత ట్రయల్ జరిగే సమయంలో ఐదుగురిని అడల్ట్‌లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్‌కు హైదరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసుల విజ్ఞప్తిపై జువైనల్ జస్టిస్ దే తుది నిర్ణయం. మైనర్ల మానసిక స్థితి, నేరం చేయడనికి వారికి ఉన్న సామర్థ్యం అన్నింటినీ పరిగణలోకి తీసుకుని జువైనల్ జస్టిస్ నిర్ణయాన్ని వెల్లడించనుంది. కాగా... మైనర్లకు 21 యేళ్లు దాటిన తరువాత వారిని జువైనల్ హోం నుంచి సాధారణ జైల్‌కు తరలిస్తారన్న విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ మైనర్ రేప్ కేసు దర్యాప్తును పోలీసులు కీలకంగా తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి అనేక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఈ నేపథ్యంలోనే కేసులో పట్టుబడ్డ నలుగురు మైనర్లే అని... వీరిపై సెక్షన్లను పూర్తిగా అమలు చేసేందుకు మేజర్లుగా పరిగణించాల్సి ఉంటుందని జువైనల్ బోర్డుకు పోలీసులు తెలియజేశారు. పూర్తిస్థాయిలో విచారించి, శిక్షలు పడేలా చేయాలంటే నిందితులను మేజర్లుగా పరిగణించాలని జువైనల్ బోర్డుకు పోలీసులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై జువైనల్ బోర్డు నిర్ణయం కీలకంగా మారింది. రోవైపు... ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు చంచల్ గూడా జైలుకు జూబ్లీహిల్స్ పోలీసులు చేరుకున్నారు. ప్రధాన నిందితుడు సాదుద్దీన్ మాలిక్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 4 రోజుల పాటు నిందితుని పోలీసులు విచారించనున్నారు. కాగా... ఇదే ఘటనకు సంబంధించి జువైనల్ హోంలో ఉన్న మరో ఐదుగురు మైనర్లను కూడా విచారిస్తామని, కోర్టు అనుమతికోసం ఎదురు చూస్తున్నామని ఏసీపీ తెలిపారు. జూబ్లీహిల్స్ రేప్ కేసులో సర్వత్రా విమర్శలు రావడంతో టిఆర్ఎస్ దిద్దుబాటు చర్యలకు దిగింది. తక్షణం వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ పదవి నుంచి తప్పుకోవాలని మసీవుల్లాను టీఆర్ఎస్ పార్టీ ఆదేశించింది. జూబ్లీహిల్స్ బాలిక అత్యాచారం కేసు ఘటనలో వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ కుమారుడు నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. వక్ఫ్‌బోర్డు కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అత్యాచారం కేసుకు సంబంధించి తీవ్ర ఆరోపణలు రావడంపై పార్టీ సీరియస్ అయ్యింది. చర్యలు తీసుకునే బాధ్యతను హోంమంత్రి మహమూద్ అలీకి పార్టీ అప్పగించింది. పదవి నుంచి తప్పుకోవాలని మసీవుల్లాకు హోంమంత్రి సూచించారు. జూబ్లీహిల్స్ అత్యాచారం కేసులో బాలిక రెండో స్టేట్‌మెంట్‌లో సంచలన విషయాలు వెల్లడించింది. బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన ఇన్నోవా కారు.. అధికారిక వాహనమా, లేక వక్ఫ్ బోర్డు చైర్మన్ వ్యక్తిగతంగా వినియోగిస్తున్న వాహనమా అనే దానిపై స్పష్టత రాలేదని పోలీసులు అంటున్నారు. 2019లో ఖరీదు చేసిన ఆ వాహనం సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన దినాజ్ జహాన్ పేరుతో ఉంది. వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. ఈ కేసులో నిందితుడైన ఓ బాలుడి తండ్రి దాన్ని లీజుకు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కారు టెంపరరీ రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా వివరాలు ఇవ్వాల్సిందిగా ఆర్టీఏ అధికారులకు పోలీసులు లేఖ రాశారు. మరోవైపు వాహనం వివరాలు కోరుతూ దినాజ్ జహాన్‌తో పాటు వక్ఫ్ బోర్డుకు నోటీసులు ఇవ్వాలని, లేఖ రాయాలని నిర్ణయించారు. వీటికి సమాధానాలు వస్తే.. అది వక్ఫ్‌బోర్డు లీజుకు తీసుకుని చైర్మన్‌కు కేటాయించిన అధికారిక వాహనమా? లేక చైర్మన్ వ్యక్తిగతంగా తీసుకున్నదా? అనేది స్పష్టం కానుంది. ఇక బెంజ్ కారు మాత్రం కేసులో నిందితుడైన ఓ బాలుడి తల్లి పేరుతో ఉందని, దాన్ని అతడే వినియోగిస్తున్నాడని తేల్చారు. మైనర్‌కు వాహనం ఇవ్వడంతో ఆమెకూ నోటీసులు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ కేసులో పోలీసుల పక్షపాతం

హైదరాబాద్,జూన్9: జూబ్లీహిల్స్ మైనర్ బాలిక కేసులో పోలీసులు అవకతవకలు పాల్పడ్డారని బీజేపీ ఇంఛార్జ్ తరుణ్ చుగ్ ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... రేప్ జరిగిన వాహనం ప్రభుత్వ వాహనమని గుర్తించడానికి ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నించారు. దోషులును రక్షించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయతిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఎలా చెప్పితే అలా వ్యవహరించే పోలీసులు ఉన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం కోసం మాత్రమే పని చేసే కొంతమంది పోలీసులు ఉన్నారని తెలిపారు. కుటుంబం కోసం మానేసి ప్రజల కోసం ఆ పోలీసులు పని చేయాలని హితవుపలికారు. జూబ్లీహిల్స్ కేసులో న్యాయం జరిగే వరకు బాధితురాలి పక్షాన బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని తరుణ్ చుగ్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే హైదరాబాద్ వేదికగా జులైలో నిర్వహించే జాతీయ కార్యవర్గ సమావేశాల ఏర్పాట్లను భాజపా అధిష్ఠానం ముమ్మరం చేసింది. సమావేశాలను విజయవంతం చేసేందుకు కమలనాథులు.. పార్టీ నేతలతో సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. సమావేశాలు జరగనున్న నోవాటెల్‌లో ఏర్పాట్లను భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్‌చుగ్, పార్టీ సీనియర్ నేత శివప్రకాశ్, బండి సంజయ్ సహా.. పలువురు నేతలు పరిశీలించారు. వచ్చేనెల హైదరాబాద్ వేదికగా జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించనున్నారు. జులై 2, 3 తేదీల్లో... సమావేశాలు జరగనున్న నోవాటెల్‌లో ఏర్పాట్లను భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్‌చుగ్, పార్టీ సీనియర్ నేత శివప్రకాశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా.. పలువురు నేతలు పరిశీలించారు. అక్కడి సదుపాయాల గురించి ఆరా తీశారు. సభా వేదిక, భోజన వసతి, పార్కింగ్, ఫొటో ఎగ్జిబిషన్ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశాలపై నేతలు చర్చించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా జులై 2 సాయంత్రం 4గంటల నుంచి మూడో తేదీ సాయంత్రం 5గం. వరకు భాజపా జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేశామా లేదా అని సమీక్షించుకోవడంతో పాటు పలు అంశాలపై కమలనాథులు తీర్మానాలు చేయనున్నారు.

### గవర్నర్‌కన్నా.. కెసిఆర్‌కే

## మోడీ ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా, తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కేసీఆర్‌కు నచ్చితే నజరానా.. నచ్చకపోతే జరిమానా అనేలా రాష్ట్రంలో పరిస్థితి ఉందన్నారు. జూబ్లీహిల్స్ బాలిక కేసు లో గుర్తించిన వాహనాల యజమానులకు శిక్షలు పడాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్, ఎంఐఎంలు పాలనలోనే కాకుండా.. రే÷-లు కూడా పొత్తులనే చేస్తున్నారని రేవంత్ ధ్వజమెత్తారు. బాలిక రేప్ కేసు లో పాత్రధారి అయిన వక్ఫ్ బోర్డు చైర్మన్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మాత్రమే ప్రకటనలు ఇవ్వాలి. దేశ వ్యాప్తంగా యాడ్స్ ఇవ్వాలంటే.. సొంత డబ్బులు ఖర్చు పెట్టుకోండి. ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టడం ఏంటి ? వచ్చే మా ప్రభుత్వం లో యాడ్స్ పై సమీక్ష చేస్తామని రేవంత్ స్పష్టం చేశారు. నేషనల్ ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరు తొలగించిందే కేసీఆర్. ఇప్పుడు వర్ధంతి, జయంతిల సందర్భంగా ఎన్టీఆర్ కు పూలదండలు వేస్తే .. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ఎన్టీఆర్ అభిమానులు మర్చిపోతారా అని అన్నారు. ఎన్టీఆర్‌ను పొగిడితే ఓట్లు రాలవని గుర్తించాలన్నారు. ఇప్పుడు కేసీఆర్ కు ఎన్టీఆర్ ఎందుకు గుర్తుకొచ్చారో ప్రజలు తెలియనిదా అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఎవరి కోసమూ ఆగవని, తాను లేకున్నా చింతన్ శిబిర్ జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణలో శాంతి భద్రతలు క్షీణిస్తున్న నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సమావేశానికి తానే స్వయంగా వస్తానని చెప్పారు. హైదరాబాద్‌లో ఇటీవల పబ్, క్లబ్‌లలో జరుగుతున్న ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే తెలంగాణ ప్రతిష్టను, హైదరాబాద్ ఖ్యాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని గుర్తుచేశారు. ఇందుకోసం అఖిలపక్షంతో, మహిళా, స్వచ్ఛంద, పౌర రక్షణ సంఘాలతో కలిసి చర్చించాలని కోరారు.



## కుందారంలో రాజన్న యువసేన గ్రామ కమిటి

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం కుందారం గ్రామములో రాజన్న యువసేన గ్రామ కమిటి గురువారం యువసేన జిల్లా నాయకులు గోపాల్ దాస్ ఉపేందర్ ఆధ్వర్యములో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు చింత వెంకటేష్, ఉపాధ్యక్షులు శాడ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సజ్జన సతీష్, ఆర్గనైజర్ బత్తుల రమేష్, కార్యదర్శి పల్లాటి మల్లేష్, కార్యవర్గ సభ్యులు వంగ సంపత్,చెండేటి బాలకృష్ణ, అంతగల్ల కర్ణాకర్, పాలమాకుల నాగరాజు, చింత కన్నయ్య, ఓరుగంటి యాకన్న ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెరాస అధ్యక్షుడు లోక్కుంట్ల నాగరాజు, అంతగల్ల రాంచందర్, మండల తెరాస ఉపాదక్షులు బైరు యాకన్న, పాలమాకుల యాదగిరి, రాష్ట్ర స్థాయి ఉత్తమ రైతు అవార్డ్ గ్రహీత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కావాటి యాదగిరి

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా పని చేస్తూ




నిరంతరం ప్రజా సమస్యలపై కృషి చేస్తున్న రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కావాటి యాదగిరి కి సీపీఐ పార్టీ తగిన గుర్తింపు ఇచ్చింది. 2 రోజుల పాటు జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ జనగామ జిల్లా 3వ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డికి యాదగిరి ధన్యవాదాలు తెలిపారు. 1988 నుండి ఇప్పటి వరకు వామపక్ష ఉద్యమాల్లో పని చేశానని తెలిపారు.

## వెంకిర్యాలలో ముమ్మరంగా బడిబాట

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామంలో ముమ్మరంగా బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. ఒకటి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం అన్ని వసతులు ఉన్నాయని, మంచి విద్యతోపాటు



నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్స్, టై, బెల్టు, పలకలు శిక్షణ పొందిన సబ్జెక్టు ఉపాధ్యాయులు, క్రీడా రంగంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, పిల్లలకు మంచి భవిష్యత్తు అందిస్తారని మన ఊరు మన బడి కింద పాఠశాలకు అన్ని వసతులు సమకూరుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, ఎంపిటిసి కొమ్ము రాజుల సాలమ్మ అన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అంగన్వాడి కేంద్రం నుండి నూతన అడ్మిషన్లు స్వీకరించారు. గ్రామంలో పర్యటించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్, విద్యా కమిటి చైర్మన్ తాళ్ళపెల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు లలిత, విద్యా రాణి, భాగ్యలక్ష్మి, సిఆర్పి సిద్దులు, అంగన్వాడీ టీచర్స్ జగదాంబ, స్వరూప హెల్త్ స్టాఫ్ నర్స్ మౌనిక, ఆశ వర్కర్స్ యమున, భాగ్యలక్ష్మి, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి లు పాల్గొన్నారు.



నందిపేట మండలం సిహెచ్ కొండూరులో శ్రీ రాజ్యలక్ష్మి సమేత లక్ష్మి నర్సింహా స్వామి ఆలయ జీర్ణోద్ధరణ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి.రాజేశం గౌడ్, శ్యామల దంపతులు. తదుపరి దేవాలయ పునరుద్ధరణ చేసిన ఎమ్మెల్సీ కవిత ను కలిసి అభినందించారు.

## పట్టణ ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు):** పట్టణ ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే చైర్ పర్సన్ అన్నారు. 4 వ విడత పట్టణ ప్రగతిలో భాగంగా 39, 23, 24వార్డ్ లలో మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... బిట్ బజార్ లో 4 కోట్ల రూపాయలతో నడుస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నన్వేజ్ మార్కెట్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్



కి తెలిపినారు. వాడ, వాడా తిరుగుతూ తడి, పొడి చెత్త వేరు చేయుట గూర్చి అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి లేదంటే రోగాలను మనమే కొని తెచ్చుకున్న వాళ్ళం ఐతం అని ప్రజలకి వివరించారు. గత పాలకులు మన పట్టణాన్ని ఎలాంటి అభివృద్ధి చెయ్యలేదు. అభివృద్ధి అంటే ఎంటో మన ప్రభుత్వం మనం చేసి చూపించినం. ఈ రోజు మన జగిత్యాల కు ఎక్కడెక్కడినుంచో వచ్చి కూరగాయలు, మిర్చి, పండ్లు తీసుకెళ్తున్నారు. ఇంతలా అభివృద్ధి జరిగినది ఎవరికి కనిపించడం లేదా అని అడిగినారు. మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మున్సిపల్ డ్రెయిన్లు మరియు రోడ్లు ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది క్లీన్ చేస్తున్నారు. కానీ ప్రజలు కూడా ఆలోచించి మోర్లలో చెత్త పడివెయ్యకుండ మన ఇంటి దగ్గరకి వచ్చిన మున్సిపల్ వాహనానికి తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి. ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురండి దానిని పరిష్కరిస్తామని చెప్పినారు. కొంత మంది అభివృద్ధిని ఓర్వలేక పనులు అపుతున్నారు. కొన్ని వర్క్స్ కి టెండర్ లు పూర్తి అయిన కూడా కాంట్రాక్టర్లు పని చెయ్యడం లేదని అన్నారు. అలాంటి కాంట్రాక్టర్స్ కి నోటీస్ లు ఇవ్వటం జరిగినది. మరియు కాంట్రాక్టర్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టినాము. రీ టెండర్ పెట్టి పనులు త్వరగా పూర్తి చేస్తాం. దయచేసి అందరూ సహకరించాలి. ఏమీ చెయ్యాలన్న ప్రజల భాగస్వామ్యం ఉంటేనే చెయ్యగలం అని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ సమిండ్ల వాణి శ్రీనివాస్, జుంబర్థి రాజు కుమార్, గుర్రం రాము, కమిషనర్ స్వరూపరాణి, డిఈ, టీపీఎస్, ఏఈ, ఎస్.ఐ. వైస్ ఛైర్మన్ కౌన్సిలర్స్ అధికారులు, నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్స్ సాధించిన చైతన్య రెడ్డిని అభినందించిన బుర్ర రమేష్

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** ఇటీవల విడుదలైన 2022 సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో విజయ పతాకాన్ని ఎగురవేసిన ఉమ్మడి వరంగల్ ముద్దు బిడ్డ బి. చైతన్య రెడ్డి ని తెలంగాణ ఐక్య



ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి బి. చైతన్య రెడ్డి 161 వ, ర్యాంకు సాధించి సివిల్ సర్వీసెస్ ఫలితాలలో తమ సత్తాను చాటారు. బి. చైతన్య రెడ్డి బీటెక్ పూర్తి చేసి 2016 లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ క్వాలిటీ అండ్ కంట్రోల్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా మల్లన్న సాగరులో పని చేస్తున్నారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే, మరొకవైపు సివిల్స్ సాధించాలనే లక్ష్యంతో, పట్టువదలని విక్రమార్కుడిలా ఆరు పర్యాయములు సివిల్స్ రాసి, 161 ర్యాంకు సాధించి వరంగల్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలిచారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ... ఎలాంటి కొలువులు లేవని నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న యువత పట్టుదల, సంకల్పం, అకుంఠిత దీక్షతో లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనేక ఉద్యోగ నోటిఫికేషన్స్ జారీ చేసిందని, గ్రూప్-1 & 2 అలాగే సివిల్ సర్వీసెస్‌లో మంచి ర్యాంకులు సాధించి తెలంగాణ కీర్తి ప్రతిష్ఠలను దశదిశలా చాటాలని యువతకు పిలుపునిచ్చారు. చైతన్య రెడ్డి లాంటి వర్ధమాన ఐఎఎస్, ఐపిఎస్ ర్యాంకు హోల్డర్స్ నేటీ యువతకు స్ఫూర్తిని, ప్రేరణను కల్గిస్తారని పేర్కొన్నారు. చైతన్యరెడ్డిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని అన్నారు. చైతన్య రెడ్డి తండ్రి సంజీవరెడ్డి వరంగల్ డిసిఓ గా పని చేస్తుండగా, తల్లి లెక్చరర్ గా పనిచేస్తుంది. ఈ సందర్భంగా చైతన్య రెడ్డి స్పందిస్తూ.... అమ్మ ప్రోత్సాహం, నాన్న ప్రేరణతో సివిల్స్ సాధించానని తెలియజేశారు. ర్యాంకు సాధనలో 'మెయిన్స్' ప్రధాన భూమిక పోషిస్తుందని తెలియజేశారు. తను కలలు కన్న ఐపిఎస్ కల నెరవేరబోతున్నందుకు చైతన్య రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రమేష్ తో అభినందించిన వారిలో పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ గౌడ్, ఎ. భీమా, రాగుల వెంకటేశ్వర్లు, ఎన్. భగవాన్ రెడ్డి, ఎల్. ఈర్య, లకుపతి ఉన్నారు.

## పల్లె ప్రగతితో గ్రామాల సమగ్రాభివృద్ధి

**జనగామ జూన్ 9 (ప్రజామంటలు):** పల్లె ప్రగతి తో గ్రామాలలో అన్ని వసతులు సమకూర్చి సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకుని ఎందుకు పోతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు



తెలిపారు. గురువారం ఐదో విడత పల్లె ప్రగతి పురస్కరించుకొని మంత్రిని గ్రామ ప్రజలు బోనాల తోనూ బతుకమ్మలతోను కోలాటంతోనూ డబ్బులతోను ఘనంగా స్వాగతించారు. కొడకండ్ల మండలం రామవరంలో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొని శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. సి.ఆర్.ఆర్. నిధులు కోటి రూపాయలతో సబ్ స్టేషన్ మీదుగా రామవరం నుండి తిరుమలగిరి వరకు రహదారి పనులకు శంకుస్థాపన, 2 కోట్లతో నీలి బండ తండ మీదుగా రహదారి పనులకు శంకుస్థాపన, రూ. 332.60 లక్షలతో రైతు వేదిక, వైకుంఠధామం, సిసి రోడ్లు, సైడ్ కాలువ పనుల కు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 10 లక్షలతో ఏర్పాటు చేసిన క్రీడామైదానం వాలీబాల్ కోర్టు కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రామవరం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో గ్రామ సర్పంచ్ మందుల శిరీష అధ్యక్షతన మంత్రి మాట్లాడుతూ.... ఒకప్పుడు ఈ ప్రాంతం త్రాగు నీటి కొరతతో అల్లాడి పోయేవని నేడు ఆ పరిస్థితి లేదని మిషన్ భగీరథ పథకం ద్వారా 46 వేల కోట్లతో ఇంటింటికి త్రాగునీటి సరఫరా చేసిన ఘనత దేశంలోనే ఒక్క తెలంగాణ రాష్ట్ర ముఖ్య దక్కిందన్నారు. పల్లె ప్రగతితో గ్రామీణ ప్రాంతాలు వేగవంతంగా సమగ్ర అభివృద్ధి చెందు ఉన్నాయన్నారు. ప్రజలు చైతన్యవంతులవుతున్నారని తడి చెత్త, పొడి చెత్త సేకరణతో గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని అన్నారు. పారిశుధ్యం మెరుగుతో పల్లెలు వికసిస్తూ ఉన్నాయన్నారు. హరిత హారంతో పచ్చదనం నెలకొంటున్నదని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలను నర్సరీలో పెంచుతున్న మన్నారు. హరితహారం గ్రీన్ బడ్జెట్లో మూడు లక్షలతో పెద్ద చెట్లు కొనుగోలు చేసి అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. రామవరంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం ఆహ్లాద కరంగా ఉందని ఈజీఎస్ ద్వారా మొక్కలకు నీళ్లు పోసినందుకు ఒకటిన్నర లక్షల ఆదాయం గ్రామ పంచాయతీకి లభించిందన్నారు. ఇప్పటివరకు రామవరం గ్రామానికి 5 కోట్లు ఇచ్చామన్నారు 1482 మందికి రైతుబంధు లభించిందని, ఇప్పటివరకు రైతుబంధు ద్వారా 15 కోట్లు రైతులకు అందజేశామన్నారు. రామవరానికి త్వరలోనే 365 రోజులు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని 150 చెరువుల వరకు నీళ్లు వచ్చాయని 30 చెరువులు మాత్రమే మిగిలి ఉన్నాయి అన్నారు. ఎకరం 30 వేలు ఉన్న ఈ ప్రాంతం 50 లక్షలు అయ్యిందని తెలియజేశారు రైతు బీమా కింద 13 మందికి 5 లక్షల చొప్పున 65 లక్షలు, 123 మందికి కల్యాణలక్ష్మి క్రింద 1.14 కోట్లు, 48మందికి కెసిఆర్ కిట్టు అందజేశామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాయని మంత్రి తెలియజేశారు. పల్లె ప్రగతి లో 1.50 కోట్ల రూపాయలు గ్రామపంచాయతీ కు మంజూరు చేశామన్నారు. గ్రామాభివృద్ధికి రామవరం లో చేపట్టిన ప్రతి పని విజయవంతం అయిందని అందుకు సర్పంచ్ శిరీషను అభినందించారు. ఇంకా చేయవలసిన పనులు మూడే మూడు ఉన్నాయని 1 స్థలాలు ఉన్నవారికి మూడు లక్షలు మంజూరు చేసి ఇల్లు నిర్మించడం పెన్షన్లు మంజూరు చేయించడం నీళ్ళు తీసుకురావడం వంటి వంటివి బాధ్యతగా తీసుకొని నెరవేరుస్తానని అన్నారు. జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాలను పట్టణాలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్న మని 80 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ.... తడి పొడి చెత్త సేకరణ తోనే పారిశుధ్యం మెరుగు పడు తుందని, గ్రామపంచాయతీ అందించిన రెండు బుట్టలను చెత్త కే వినియోగించాలన్నారు. గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులను గ్రామానికి ఒకరు చొప్పున నియమించామని లూస్ వైర్లు ఇస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, భాస్కర రావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జడ్పిటిసి సత్తెమ్మ, ఎంపీటీసీ యాకయ్య, మంగమ్మ, పిఎసిఎస్ రామోజీ, డిసిపి బి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ చైర్మన్ రాము, పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లులు మంజూరు

### మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు

### తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

**జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు):** పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు సత్వరం మంజూరు చేయించిన, జిల్లా కేంద్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్, జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సౌకర్యాలు కల్పించడానికి జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం పట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా టీ ఎన్జీఓ సంఘం భవన్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తమ అసోసియేషన్ సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ కల్పించిన పాలసీ పత్రాలను హరి అశోక్ కుమార్ అంద జేశారు. ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ కార్యదర్శికి వినతి పత్రం సమర్పిస్తూ గ్రేటర్ పరిధితో పాటు పలు జిల్లాల్లో పెన్షన్లు అందక పలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించామని, పెన్షన్ పేమెంట్ ఆఫీసులో చిన్న కారణాల్ని చూపి పెన్షన్ నిలిపి వేస్తున్నారని, ఈ



తరహా పద్ధతి కి స్వస్తి పలకాలని కోరామని, లైఫ్ సర్టిఫికెట్ సరిగా నింపలేదని, ఆధార్ కార్డులు లింకప్ చేయ లేదంటూ పెన్షన్లు ఆపి వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, సుదీర్ఘ కాలంగా పాలన అందించిన పెన్షనర్లు ప్రతి నెలా పెన్షన్లు కోసం ఎదురు చూపులు చూడ కుండా ఎలాంటి జాప్యం లేకుండా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు రఘుపతి, హన్మంతు రెడ్డి, వెలముల ప్రకాష్, రాజేశ్వర్, నారాయణ సత్యనారాయణ, విద్యాసాగర్, నారాయణ మనోహర్ రావు, పురుషోత్తం రావు, అశోక్ రావు, పబ్బా శివానంద%శీ%, రాజ్ మోహన్, రెవెన్యూ యాకూబ్, సైఫోద్దీన్, విఠల్, మున్సిపల్ యాకూబ్, కరుణ, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల మాటలతో దేశ ప్రతిష్టకి భంగం

### పులి ఆంజనేయులు గౌడ్

**కరీంనగర్ జూన్ 09 (ప్రజామంటలు):** ఒక వైపు దేశ ఆర్థిక పరిస్థితి దిగజారి పోతుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు మాత్రం కేవలం వారి వ్యక్తిగత ప్రతిష్ట కోసం, రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం దిగజారి ఇతర మతాలపై విషం చిమ్ముతూ దేశంలో, రాష్ట్రంలో మత విద్వేషాలని రెచ్చగొట్టడమే కాకుండా వారి విద్వేష పూరిత మాటలతో భారత దేశ గౌరవాన్ని ప్రపంచ దేశాల ముందు తల దించుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు, ఒక మతానికి వ్యతిరేకంగా మాట్లాడి అంతర్ జాతీయంగా అరబ్ దేశాల్లో ఉన్న భారతీయ వలస జీవుల బ్రతుకుల్లో భయాన్ని



నింపిన బీజేపీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మని పార్టీ నుండి సస్పెండ్ చేసినంత మాత్రన ఒరిగేదేమి లేదని, అరబ్ దేశాల్లో ఉన్న ప్రతి భారతీయుని రక్షణకి బీజేపీ బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రములోనేమో బీజేపీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మసీదులు తవ్వాలని రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించే విధంగా మాట్లాడినందుకు ఆయనపై కూడా ఎందుకు బీజేపీ చర్యలు తీసుకోలేదో చెప్పాలని, రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ యొక్క స్వార్థానికి దేశ, రాష్ట్ర ప్రజల జీవితాలు సమస్యల వలయంలో చిక్కుకోవడం ఖాయమని పేర్కొన్నారు. పరాయి అరబ్ దేశములో ఉన్న వలస కార్మికుల జీవితాలతో బీజేపీ ఆడుకుంటుందని రాబోయే రోజుల్లో వారికి ఏం జరిగినా బీజేపీ యే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.




గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పంచాయితీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరి సందీప్ కుమార్ సుల్తానియా, కలెక్టర్ ఆర్ వి కర్ణణ్.




7వ రోజు పట్టణ ప్రగతిలో భాగంగా కరీంనగర్ పట్టణం 33 వ డివిజన్ భగత్ నగర్ లో వాడ వాడలో పర్యటించిన మేయర్ సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్, ఇంటింటికి తిరుగుతు గతంలో నిర్మించిన ఇంకుడు గుంతల పరిశీలన. ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన. పలు ప్రభుత్వ స్థలాల్లో నూతన ఇంకుడు గుంతల నిర్మాణంకు చర్యలు.

## పెంచిన బస్ ఛార్జీలు తగ్గించాలి

**జనగామ జూన్ 9 (ప్రజామంటలు):** తెలంగాణలో పెంచిన బస్ ఛార్జీలు, విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం అన్యాయమని ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం



అన్నారు. గురువారం జనగామలో ఒక ప్రకటన విడుదల చేశారు..పెంచిన ఈ భారం వల్ల అనేక మంది విద్యార్థులు చదువులకు దూరం అయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఒక్క ప్రక్క కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని, సుదూర ప్రాంతాల నుండి ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుంటూ చదువుకుంటున్నారని, విద్యార్థుల బస్ పాసులు నుండి పెంచిన ఛార్జీలు నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.



4వ విడత పట్టణ ప్రగతిలో భాగంగా గురువారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రావణి ప్రవీణ్ పలు వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి కాలువలలోని చెత్తను ఎమ్మెల్యే, చైర్పర్సన్ లు స్వయంగా తొలగించారు.

## శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, అదికార్లను కోరిన ప్రజలు

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** పట్టణ ప్రగతి 7వ రోజు పర్యటనలో భాగంగా జనగామ పట్టణంలో శానిటెషన్ కార్యక్రమాలు చేపట్టారు. కూరగాయల మార్కెట్ రోడ్, రెడ్డి స్ట్రీట్ లో జెసిబితో మురికి



కాలువలో ఉన్న సిల్ట్ ను తొలగించారు. అలాగే క్లీనింగ్ చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, లేబర్ ను ఎక్కువ మందిని పెంచాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారి మంద లక్ష్మి, లైన్ మెన్ ప్రదీప్, ఆర్.పి. నాగమణి వార్డు సభ్యులు చెంచారపు బుచ్చిరెడ్డి , వేమళ్ళ రాజిరెడ్డి, వంగాల రవి, సురేష్ రెడ్డి, మారం శ్రీనివాస్, టి. బిక్షపతి, వీర చారి తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ జూన్ 09 (ప్రజామంటలు):** ఐదో విడత పల్లె ప్రగతి లో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు రామవరం లో జరిగిన బడిబాట ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఉత్తేజపరిచారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆంగ్లమాధ్యమం లో కూడా విద్యను ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరికి తెలియాలి చెప్పాలని విస్తృత ప్రచారం చేయాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు.

# తదుపరి రాష్ట్రపతి అభ్యర్థిపై అంతా మౌనం !

రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎవరి వ్యూహాలు ఏమిటన్నది తెలియకున్నా ..రాజకీయాలకు అతీతంగా నిలబడే వ్యక్తి రాష్ట్రపతి కావాలని ప్రజలతో పాటు మేధావులు కోరుకుంటున్నారు. దేశ సమస్యలపై అవగాహనతో పాటు, అవసరమైన సమయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించే వ్యక్తి ఉన్నత పీఠంపై ఉండాలని భావిస్తున్నారు. రామ్‌నాథ్ కోవింద్ తన ఐదేళ్ల పదవీకాలంలో వివాదరహితుడిగానే ఉన్నారు. ఉన్నత సంప్రదాయాలను పాటించారు. కానీ దేశం ఎదుర్కొన్న అనేకానేక సమస్యల సందర్భంలో ఆయన ఎక్కడా పెదవి దాటలేదు. అలా కాకుండా ప్రధాన సమస్యలు ఎదురయినప్పుడు ప్రధానిని పిలిచి మాట్లాడే సత్తా ఉన్ననేత కావాలి. ఈ క్రమంలో తదుపరి రాష్ట్రపతి ఎవరన్న సందర్భంలో కుల,మత సమీకరణలే వస్తున్నాయి తప్ప యోగ్యుడన్న వ్యక్తి ప్రస్తావన రావడం లేదు. అన్నిరాజకీయ పార్టీలు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాయి. బిజెపి కూడా ఇదే కోణంలో ఆలోచిస్తోంది. జూలై 25తో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పదవీకాలం ముగియనుండడంతో ఈ లోపు రాష్ట్రపతి పదవికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విపక్షాలు ఐక్యంగా ఓ మేధావిని లేదా సర్వజన ఆమోదమైన వ్యక్తిని నిలబెడాతారా అంటే అలాంటి సూచనలు ఏవీ కనిపించడం లేదు. ఎవరికి వారు తమ వ్యూహాల్లో ఉన్నారు. మధ్యలో బీహార్ సిఎం నితీశ్ కుమార్ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. అన్నా హాజారే పేరు కూడా ప్రచారంలో ఉంది. అయితే ముస్లిం మైనార్టీలు, గిరిజనులు, మహిళలు, ఎస్సీలు ఇలా ఎవరైతే బాగుంటుందన్న కోణంలోనే చర్చలు సాగడం విచారకం. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమ కారుడు అన్నా హాజారే పేరును, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ పేరును కేసీఆర్ ప్రస్తావిస్తున్నారని ప్రచారం సాగింది. ఇకపోతే ఇప్పుడు మోడీకి ప్రత్యామ్నాయం తానే అన్న ధీమాలో ఉన్న బెంగగాల్ సిఎం మమతా బెనర్జీ మాత్రం కలసిపోవడం అన్న భావనలో కనిపించడం లేదు. అంతా ఆమెనే కలకత్తా కాళికగా నమ్మి నమో అంటూ సాగాలని కోరుకుంటున్నట్లుగా ఆమె వ్యవహార శైలి కనిపిస్తోంది. ప్రత్యామ్నాయ రాజకీయాలు కావాలని, మోడీకి వ్యతిరేకంగా ఫ్రంట్ కట్టాలని కోరుకుంటున్న నాయకులు ఎవరూ తమ గూడు వీడి బయటకు రావడం లేదు. రాష్ట్రపతి ఎన్నికలపై చర్చించడం లేదు. మోడీ వ్యూహం తరవాతే మెల్లగా తమ గళం విప్పుతారేమో. రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్న తరుణంలో విపక్షనేతలు అంతా మౌనం దాల్చారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతిచ్చే అవకాశం విపక్ష పార్టీలకు లేదు. మే లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటుకు ప్రాంతీయ పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి, తన వ్యూహాన్ని అమలు చేసే యోచనలో ఉన్నకెసిఆర్ కూడా ఎలాంటి ప్రకటనా చేయడం లేదు. రాష్ట్రపతి ఎన్నిక నుంచే తన రాజకీయ చతురతను ప్రదర్శించాలన్న పట్టుదలతో ఆయన ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రత్యామ్నాయ వేదిక కోసం గతంలోనే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్‌లతోనూ సమావేశమయ్యారు. బీజేపీ, కాంగ్రెసేతర కూటమి గురించి వారి వద్ద ప్రస్తావించారు. కానీ... దీనికి ఆ పార్టీలు అంగీకరించడం లేదని తెలుస్తోంది. మమత ఇప్పటికే తనకు తాను ప్రధానమంత్రి అభ్యర్థిగా భావిస్తున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏదైనా కూటమి ఏర్పడితే... తన సారథ్యం లోనే ఏర్పడాలి, తానే నేతృత్వం వహించాలన్నది



ఆమె అంతర్గత ఆలోచనగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటప్పుడు కేసీఆర్ కట్టే ప్రత్యామ్నాయ కూటమిలో సభ్యురాలుగా చేరడానికి ఆమె అంగీకరిస్తారా అన్నది సందేహమే. మరోవైపు రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమవుతోంది. అత్యున్నతమైన ఆ పీఠంపై తాము కోరుకున్న వ్యక్తిని కూర్చోబెట్టేందుకు అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తమ అభ్యర్థిని గెలిపించు కునేందుకు అవసరమైన మెజార్టీ అధికార ఎన్డీయేకు సొంతంగా లేదు. కూటమికి ఇంకా కావాల్సిన ఓట్ల సంఖ్య తక్కువే. ఉమ్మడిగా కలిసి నడిస్తే విపక్షాలు విజయతీరాలకు చేరుకోగలవు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ఎన్నిక విపక్షాల చతురతకు,ఐక్యతకు పరీక్ష కానుంది. అయితే ఎన్‌డిఏ ఎలాంటి వ్యూహం అవలంబిస్తున్నదన్నదే ఇప్పుడు సర్వత్రా చర్చగా మారింది. అలాగే అభ్యర్థి ఎవరన్నది కూడా చూచాయగా కూడా వెల్లడించడం లేదు. మోడీ మదిలో ఎవరున్నారన్నది కూడా నామమాత్రంగగా కూడా బయటకు రావడం లేదు. విపక్షా తీరుకూడా అలాగే ఉంది. ఈ క్రమంలో కోవింద్ వారసుడిగా ఎవరు వస్తారన్నది ఇప్పటికైతే సస్పెన్స్‌గానే ఉంది. మొత్తంగా భారత 16వ రాష్ట్రపతి ఎన్నికకు ఏ క్షణమైనా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కొత్త రాష్ట్రపతి ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏ క్షణమైనా షెడ్యూల్ విడుదల చేయవచ్చన్న అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్‌జేడీ లాంటి పార్టీలు యూపీఏ అభ్యర్థికి మద్దతిచ్చాయి. అప్పుడు కాంగ్రెస్ పార్టీ మీరాకుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడంలేదు. ఈ ఎన్నికల్లో కూటములు ప్రకటించే అభ్యర్థులను బట్టి తటస్థ పార్టీలు రాజకీయ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. క్రితంసారి రెండు కూటములూ దళిత అభ్యర్థులనే రంగంలోకి దింపాయి. ఈ సారి ఏ సామాజిక, ప్రాంత సమీకరణాన్ని అనుసరిస్తాయన్నది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో ఈ దఫా రాష్ట్రపతి ఎన్నికలు పోటాపోటీగానే సాగనున్నాయి. వైకాపా, తెరాస, బీజేడీల్లో ఏ ఒక్క పార్టీ మద్దతిచ్చినా.. ఎన్డీయే అభ్యర్థే రాష్ట్రపతి పీఠంపై కూర్చుంటారు. ప్రస్తుతానికి తెరాస అయితే భాజపాతో కలిసివెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఉమ్మడి అభ్యర్థిపై పెద్దగా ఆసక్తి కూడా చూపడం లేదు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే దిశగా పావులు కదుపుతున్నారా అన్న విషయంలో ప్రాంతీయపార్టీల్లో కూడా పెద్దగా ఆసక్తి కానరావడం లేదు. అలాగని ఎన్డీఏ ద్వారా ఒక సమర్థనేతను ఎన్నుకునేలా కూడా చర్చించడం లేదు. గెలుపు ఎన్డీఏది కావడంతో ఎవరు కూడా ఆసక్తి చూపడం లేదా అన్నది కూడా తెలియడం లేదు. మొత్తంగా సమర్థ నేతను ఎన్నుకుంటారారా లేదా..రాజకీయ సుడిలో చలో అంటారా అన్నది చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# వనంలో వరుసలు

లేడికి లేచిందే పరుగు అన్నట్లు పుట్టి నెల గడవగానే జింక పిల్లకు కాలు సాగింది. ఉరుకులమీద అడవంతా తిరగ సాగింది. ఒక రోజు అలా అడవంతా పరుగులు తీస్తున్నపుడు ఎలుగు బంటి కనిపించింది. “కోడలా,జాగ్రత్త,నెమ్మదిగా వెళ్ళు,నిదానం ప్రధానం అని పెద్దలన్నారుకదా!”అని హెచ్చరించింది. ఎలుగుబంటు మాటలు జింకపిల్లకు నచ్చలేదు. తనేమిటి?తన అందం ఏమిటి? వళ్ళంతా నల్లబొచ్చు తో వికారంగా వున్న ఎలుగుబంటి తనను కోడలా అంటూ పిలవడం ఏమిటి?” అనుకుని ముందుకు సాగింది. గెంతుతూ ముందుకు పోతూవున్న జింక పిల్లకు నక్క ఎదురయింది. “ఏం మరదలా!మంచి ఉషారుగా వున్నావు. ఏమిటీ విశేషం?”అంటూ పలకరించింది. జింకపిల్లకు వళ్ళు మండింది. జిత్తులమారి నక్కకు నేను మరదలినా?ఛీ ఛీ. . “అంటూ పరుగు ప్రారంభించింది. దారిలో గుర్రం ఎదురయింది.

“చెల్లెలా!ఎలావున్నావు?మనిద్దరినీ వేగంలో ఎవరూ మించలేరు”అన్నది. జింకకు విసుగు పుట్టింది. “ఇదెక్కడి సంబంధం?ఈయనకు నేను ఏవిధంగా చెల్లెలు”అనుకుంది. ఆవిధంగా జింక ఆలోచనలో పడింది. “ఏమిటీవరసలు?ఎందుకీవరసలు? ఏమిటీ వీటి వల్ల ఉపయోగం ?చిరాగ్గా వుంది. “అని కాసేపు మధనపడింది. తిరిగి ఇల్లు చేరాక తల్లితోజింకపిల్ల “ ఏమిటమ్మా! ఈవరసలు” అంటూ జరిగింది చెప్పింది . “అడవిలో వుండే మనమే అదృష్ట వంతులమ్మా !మనలో యింకా ప్రేమాభిమానాలున్నాయి. వావి వరసలువున్నాయి. చిన్నప్పుడు విన్న పంచతంత్రకథల్లోనూ జంతువులు,పక్షులమధ్య వావి వరసలున్నాయి. మనుషుల్లోకూడాఒకప్పుడు ముఖ్యంగా గ్రామాల్లో ఎటువంటి తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఎదుటవారిని ఏదోఒక వరసతో పిలుచుకునేవారు.

అంతేగాక ఎవరికి ఏ అవసరం వచ్చినా అందరం ఒక్కటై సహాయపడేవాళ్ళు. అందువల్ల అందరూ సమానం, బంధువులం అనే భావన బాగా వుండేది. ఆ అనుబంధాలు కాలం గడిచే కొద్దీ అక్కడ తగ్గి పోతున్నాయి. ఇది మంచిదికాదు. మనఅడవిలో వున్నపద్ధతి మంచిది. దాన్ని నువ్వు ఈసడించుకోక



ఆచరించు. సమభావం ఎప్పుడూ మంచిచేస్తుంది. ఎక్కువ తక్కువలు సమాజానికి కీడు చేస్తాయి. “అన్నది. తల్లి మాటలు నచ్చక పోయినా అప్పటికి జింకపిల్ల మౌనంగా వుండిపోయింది. .

కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు అడవిలోపరుగులు తీస్తూ కనపడక నడుంలోతు బురద గుంటలోజింక పిల్ల పడిపోయింది. ఎంతప్రయత్నించినా జింక పిల్ల అందులోంచి బయటకు రాలేక పోయింది. ఈవిషయాన్నిఅటుగావచ్చిన ఎలుగుబంటు,నక్క,గుర్రం గమనించాయి. జింక పిల్లను బయటకులాగే ఉపాయం నక్క చెప్పింది.

ఎలుగుబంటు బలమైన తీగ నొకదాన్ని వెతికి తెచ్చింది. గుర్రం తీగను గుంటలోవున్న జింక పిల్లమీదకు విసిరి మరోకొస తన కాలికి కట్టుకుని బలంకొద్దీ లాగింది. తీగ గట్టిగా పట్టుకుని వున్న జింకపిల్ల బతుకు జీవుడా !అని బయట పడింది. తను ఈసడించుకున్న జంతువులే తనను ఆపదలోంచి కాపాడాయి. తను అభిమానించే వారిని తాను తక్కువగా భావించింది.

ఎంత పొరపాటు? వనంలోని వావి వరసలు వట్టివికావు,గట్టివి ,వరసలు అనుబంధాన్ని పెంచుతాయి. అనుబంధాలు ఆపదలో ఉపయోగపడతాయి. . అలా అనుకుని జింకపిల్ల పశ్చాత్తాపపడింది. పెద్దలమాట సద్దెన్నంమూట అంటారు. తల్లి చెప్పినమాట అక్షరాలనిజం. మనకంటూ నలుగురు లేకపోతే జీవితాన్ని సుఖంగా గడపలేం అని తెలుసుకుంది. ఆ మీదట తానేదోగొప్ప అనుకోక అందరితో కలుపుగోలుగావుంటూ వరసలతో అందరితో బంధుత్వాలు కలుపుకుంటూ హాయిగా జీవించింది జింకపిల్ల.

డా. గంగిశెట్టి శివకుమార్.

# పలు ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం

## సేవా నిరతికి ప్రతిరూపం దుగ్గిరాల జీవితం

## జూన్ 10...ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వర్ధంతి

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది.1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం.

స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు.

కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే ‘జాతీయ నాట్య మండలి’ స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు.

నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు.

1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన ‘అభినయ దర్పణం’ అనే గ్రంథాన్ని “%ప్త్రవ వీఙతీతీశీతీ శీట +వర్బతీవ%,” అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో ‘కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్’ వారిచే ప్రచురించ బడడం విశేషం.

1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది.1921 లో గుంటూరులో ఒక సభలో “ఆంధ్ర రత్న” అన్న బిరుదుతో ఆయనను



సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇమడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు.

తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి.

‘సాధన’ అనే ఇంగ్లీషు పత్రిక, ‘రామదండు’ అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు.

తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగేశ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు.

గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు, అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు.

ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఫేస్‌బుక్ పరిచయంతో యువతులపై అత్యాచారం

### తండ్రి ఫిర్యాదుతో ఇద్దరు యువకులపై ఫోక్సో కేసు

హైదరాబాద్,జూన్9:సికింద్రాబాద్ చిలకలగూడలో మైనర్ అక్కాచెల్లెళ్లపై అత్యాచారం చేసిన ఘటనలో ఇద్దరు యువకులపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. చిలకలగూడ పోలీసుల కథనం ప్రకారం.. అంబర్‌పేట్‌కు చెందిన ఇంతియాజ్(21), నవాజ్(21) యువకులు ఇద్దరు అక్కాచెల్లెళ్లని ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నారు. మొదట స్నేహితులుగా ఉన్న వారు క్రమంగా ఆ యువకుల ప్రేమలో పడ్డారు. వాళ్ల మధ్య సాన్నిత్యం పెరిగి.. ఇద్దరు ఆ యువకులతో శారీరకంగా కలిశారు. మైనర్ బాలికల తండ్రికి ఈ విషయం తెలిసి యువకులను పలుమార్లు హెచ్చరించారు. తమ కుమార్తెల జోలికి రావొద్దని వార్నింగ్ కూడా ఇచ్చారు.అయినా వారు వినకపోవడంతో బాధిత తండ్రి తమను ఆశ్రయించినట్లు పోలీసులు తెలిపారు. మైనర్లయిన తమ కుమార్తెలపై రెండేళ్లుగా నవాజ్, ఇంతియాజ్‌లు అత్యాచారం చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ సంస్కృతికి బోనాలు నిలువుటద్దం

### మహంకాళి దేవాలం వద్ద ఏర్పాట్లు పరిశీలన

హైదరాబాద్,జూన్9: మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. బోనాలను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసరాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారు. 17 న నిర్వహించే సికింద్రాబాద్ బోనాలకు లక్షలాదిగా తరలిరానున్న భక్తులు భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

## ప్రముఖ కంపెనీల లోగోలతో కల్తీ ఇంజినాయిల్

### విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

సూర్యాపేట,జూన్9: ప్రముఖ కంపెనీల లోగోలతో కల్తీ ఇంజినాయిల్ విక్రయిస్తున్న ముఠాను గురువారం సూర్యాపేట పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముంబై నుంచి లూజ్ ఇంజిన్ ఆయిల్ కొనుగోలు చేసి ప్రముఖ కంపెనీల ఇంజినాయిల్ డబ్బాల్లో సీజ్ చేసి అమ్ముతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారన్నారు. ÷ందితులు విజయవాడ కేంద్రంగా చేసుకొని పట్టణానికి ఈ కల్తీ అయిల్‌ను తీసుకొచ్చి దుకాణాలలో తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. వాహనదారులు ఆయిల్స్ కొనుగోలు చేసేటప్పుడు కచ్చితంగా తనిఖీ చేసుకోవాలని ఈ సందర్భంగా డీఎస్పీ నాగభూషణం సూచించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్‌ఐ క్రాంతికుమార్, సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఉరేసుకుని యువదంపతుల ఆత్మహత్య

సంగారెడ్డి,జూన్9:ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ఓ ఇద్దరు యువ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటన సంగారెడ్డి పట్టణంలోని రామ్ నగర్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. సంగారెడ్డికి చెందిన సీహెచ్ శ్రీనాథ్ రెడ్డి(32), సీహెచ్ రాఘవేణి మల్లిక(29) దంపతులు. శ్రీనాథ్ ఓ ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీ నిర్వహిస్తున్నాడు. మల్లిక కూకట్‌పల్లిలోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్‌ఆర్‌గా పని చేస్తోంది. అయితే బుధవారం రాత్రి ఇంట్లోనే ఫ్యాన్‌కు యువ దంపతులు ఉరేసుకున్నారు.గురువారం ఉదయం ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో స్థానికులకు అనుమానం వచ్చి తలుపులు పగులగొట్టారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న ఇద్దర్ని ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక సమస్యలతోనే యువ దంపతులు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు, బంధువులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ప్రతి గ్రామంలోనూ క్రీడా ప్రాంగణాలు

నిర్మల్,జూన్9: తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పట్టం కడుతుందని, క్రీడల ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి పల్లెలోనూ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తోందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఊరిలో యువకుల కోసం ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్స్ ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని లక్ష్మణచాంద మండలం పోట్టపల్లి గ్రామంలో పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పిల్లలతో కలిసి క్రికెట్, వాలీ బాల్ ఆడారు. కబడ్డీ పోటీలను ప్రారంభించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..క్రీడలకు ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం 5వ విడత ప్లలె ప్రగతిలో గ్రామీణ క్రీడా మైదానాల ప్రారంభానికి శ్రీకారం చుట్టిందన్నారు. అంతకు ముందు నూతనంగా నిర్మించిన గ్రామపంచాయ తీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

# మంత్రి ఎర్రబెల్లితో సర్పంచ్‌ల సంఘంనేతల భేటీ

## నిధుల విడుదలపై మంత్రితో నేతల చర్చలు

## కేంద్రం నిధులు రాగానే విడుదల చేస్తామన్న ఎర్రబెల్లి



హైదరాబాద్,జూన్9: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు అన్ని రకాల నిధులు దాదాపుగా చెల్లించామని ఇంకా ఏమైనా అరకొర నిధులు బకాయిలు ఉంటే వెంటనే క్లియర్ చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన ఈజీఎస్ మెటీరియల్ కంపోనెంట్ బకాయిలు రూ. 1140 కోట్లు రాష్ట్రం విడుదల చేసిన నిధులు రూ.166 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పంచాయితీ రోడ్లకు ట్రెజరీల ద్వారా రూ.760 కోట్ల విలువైన లక్షా 45 వేల చెక్కులను పంచాయితీలకు అందజేశామన్నారు. తెలంగాణ సర్పంచుల సంఘం నేతలతో గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం నేతలు సౌదని భూమన్న యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకొండ ప్రనీల్ చందర్ వివిధ అంశాలపై మంత్రితో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచులు కోరగా.. ఆ బిల్లులకు సంబంధించిన వివరాలను ఆధారాలతో సహా మంత్రి వారికి వివరించారు. కేంద్రం విడుదల చేయాల్సిన నిధులు రాగానే సీసీ రోడ్ల బకాయిలు చెల్లిస్తామన్నారు. పల్లె ప్రగతిలో సర్పంచుల పాత్ర అమోఘమని మంత్రి తెలిపారు. సర్పంచులకు బీమా విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. ప్లలె ప్రగతి తర్వాత సర్పంచుల విస్తృత స్థాయి సమావేశం ఉంటుందన్నారు. మంత్రి వివరణతో సర్పంచుల సంఘం నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## జాతీయ కార్యవర్గ భేటీల కోసం 34 కమిటీలు

**ముఖ్యనేతలతో బండి సంజయ్ సమాలోచనలు**

హైదరాబాద్,జూన్9: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన పార్టీ ముఖ్యనేతల భేటీ అయ్యారు. జాతీయ కార్యవర్గ భేటీల కోసం 34కమిటీల నియమించారు. ఈ సమావేశానికి తరుణ్‌చుగ్, శివప్రకాష్, అర్వింద్ మీనన్ హాజరయ్యారు. నేషనల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశాలపై దిశానిర్దేశర చేశారు. అలాగే బాధ్యతలపై కమిటీ సభ్యులకు నేతలు అవగాహన కల్పించారు. జులై 2, 3న హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ కార్యవర్గ భేటీలు ఉండనున్నట్లు ఈ సమావేశంలో వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 2 సీట్లే వస్తాయని ఎంపీ అర్వింద్ జోస్యం చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై పోటీ చేసే ధైర్యం ఎమ్మెల్సీ కవితకు లేదన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు. జాతీయస్థాయిలో కేసీఆర్‌ను పట్టించుకునే నాథుడే లేడని ఎద్దేవాచేశారు. బీజేపీపై మంత్రి కేటీఆర్ విమర్శలు మాని.. రేప్ కేసు సంగతేంటో చూడాలని అర్వింద్ సూచించారు.

## కాంగ్రెస్‌వి క్షుద్ర రాజకీయాలు

**అందుకే ఎమ్మెల్యేలను తరలించాం**
**కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి**

బెంగళూరు,జూన్9: కాంగ్రెస్ అనుసరిస్తున్న క్షుద్ర రాజకీయాల కారణంగానే తమ పార్టీ ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలించినట్లు కర్ణాటక మాజీ సీఎం, జేడీ(ఎస్) చీఫ్ హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. ఆ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ సీఎం సిద్ధ రామయ్యపై నేరుగా ఆయన మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఓడించాలన్న ఆసక్తి ఆయనకు లేదని విమర్శించారు. కేవలం జేడీ(ఎస్)పైనే పగ ఉందన్నారు. అందుకే తమ అభ్యర్థి ఓడిపోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు గురి కాకుండా జేడీ(ఎస్) ఎమ్మెల్యేలను కాపాడుకోవాల్సి వస్తుందని అన్నారు. లౌకిక శక్తుల బలోపేతం కోసం జేడీ(ఎస్) అభ్యర్థికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని తొలుత ఆయన పిలుపునిచ్చారు.శుక్రవారం రాజ్యసభ ఎన్నికలు జరుగనున్నాయి. కర్ణాటకలోని నాలుగు స్థానాలకుగాను ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. 45 ఓట్లు కావాల్సి ఉండగా, బీజేపీ తన సంఖ్యా బలంగా ఆధారంగా ఈజీగా రెండు సీట్లు గెలువనున్నది. అయితే తగినంత సంఖ్యా బలం లేనప్పటికీ నాలుగో సీటును దక్కించుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్, జేడీ(ఎస్) పోటా పోటీగా ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దించాయి. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల ప్రలోభాలకు గురి కాకుండా తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## అక్రిడిటేషన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్,జూన్9:రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ దరఖాస్తుల గడువును మరోసారి పొడిగించారు. దరఖాస్తుల సమర్పణ విషయంలో ఆన్‌లైన్‌లో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరో 10 రోజుల పాటు గడువు పొడిగిస్తున్నట్లు సమాచారశ్శాఖ డైరెక్టర్ రాజమౌళి ప్రకటించారు. స్టేట్ లెవల్ అక్రిడేషన్ దరఖాస్తులకు జూన్ 15 వరకు, జిల్లా స్థాయి అక్రిడేషన్ దరఖాస్తులకు జూన్ 20వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఆయా మీడియా సంస్థలు ప్రతిపాదించిన జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. దాంతో పాటు సంస్థ ప్రతిపాదించిన జాబితాను కూడా సమర్పించాలన్నారు.

## మోడీని కలవడమే ఈజీ

**కేసీఆర్‌ను కలవడం అంత సులువు కాదు**
**ట్విట్టర్ వేదికగా కిషన్‌రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,జూన్9: ప్రధాని మోదీని అన్ని పదవుల్లో ఉన్న నేతలు కలుస్తారని .. కానీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు మాత్రం కష్టమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అధికార ప్రతిపక్ష నేతలు కూడా ప్రధానిని కలుస్తున్నారని ట్విటర్‌లో పేర్కొన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు పదవిలో ఉన్న వాళ్లందరూ ప్రధాని నరేంద్రమోదీని కలుస్తారు.. కానీ ఫాంహౌస్‌లో ఉండే సీఎంను కలవటం మాత్రం కష్టమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అధికార ప్రతిపక్ష నేతలు కూడా మోదీని కలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కేవలం తన కుటుంబ సభ్యులు, బంధువులను మాత్రమే కలుస్తారని ట్విటర్ వేదికగా కిషన్‌రెడ్డి వ్యంగాస్త్రాలు సంధించారు. జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో రెండు రోజుల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. దిల్లీలోని 7-లోక్‌కల్యాణ్ మార్గ్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో 46 మంది కార్పొరేటర్లు సహా మొత్తం 76 మంది నాయకులతో ప్రధాని సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. వారి యోగక్షేమాలు, అనుభవాలు, రాష్ట్ర స్థితిగతులు తెలుసుకుంటూనే.. భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు.

## పోలీసు అధికారులకు శిక్షపై హైకోర్టు స్టే

హైదరాబాద్,జూన్9: నలుగురు పోలీసులకు 4 వారాల జైలుశిక్షపై హైకోర్టు స్టే విధించింది. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో నలుగురు పోలీసులకు



జైలుశిక్ష విధించింది. జాయింట్ సీపీ ఏఆర్ శ్రీనివాస్, బంజారాహిల్స్ ఏసీపీ సుదర్శన్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ నరేష్‌కు శిక్షపై స్టే విధించింది. దంపతుల వివాదం కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణ ఉంది. సీఆర్‌పీసీ 41ఏ నోటీసు ఇవ్వలేదని అభియోగం కూడా ఉంది.

## పేదల భూములను లాక్కుంటున్న సర్కార్

**పోడు భూముల సమస్యలపై ఎటూ తేల్చని కెసిఆర్**
**మండిపడ్డ ములుగు ఎమ్మెల్యే సీతక్క**

ఖమ్మం,జూన్9: పేదల భూములను లాక్కోవడం దారుణమని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు భూములిస్తే... కేసీఆర్ ప్రభుత్వం వాటిని లాక్కుంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో సామాన్యులకు న్యాయం జరగడంలేదని ఆరోపించారు. పోడు భూములకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని దరఖాస్తులు తీసుకొని నెలలు గడుస్తున్నా... ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గురువారం జిల్లాలోని కల్లూరులో ' రెవిన్యూ భూములపై చట్టపరమైన సమస్యలు, పరిష్కారాలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ... అడవులను రక్షిస్తోన్న ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. పుల్లలేరుకోడానికి వెళ్లిన ఆదివాసీ మహిళలను... పసిపిల్లలున్నారనే కనికరం కూడా లేకుండా జైల్లో పెట్టారని విమర్శించారు. ఆదివాసీలపై దాడులను ఆపకపోతే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఎకరం పోడు భూమిని కూడా పోనియ్యబోమని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

## క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

**క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం**
**మంత్రి మల్లారెడ్డి వెల్లడి**

మేడ్చేల్,జూన్9: రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుక వచ్చే క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ సీఎం కేసీఆర్ పట్టణ ప్రాంతాలో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. గురువారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో 66 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను చైర్‌పర్సన్ ఎం.పావని యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలతో పాటు ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు సైతం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ఏడు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిదని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసి ,మేలైన విద్యా బోధన జరిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాఠశాలలతో పాటుగా, పట్టణ ప్రాంతాలలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు మున్సిపాలిటీలలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఒక్కో మున్సిపాలిటీలో రెండు క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తీసుకొస్తామ న్నారు. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించడంతో ఇప్పటికే అన్ని మున్సిపాలిటీలలో క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి వచ్చాయని మంత్రి మల్లారెడ్డి వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ వసంత, సింగిరెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్లు జాంగీర్, హేమలత గోపాల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాక్షుడు పి. వెంకటేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలు ఇచ్చిన హరితహారం

**ఎనిమిదేళ్లలో పెరిగిన 8.2 శాతం గ్రీనరీ**

హైదరాబాద్,జూన్9: తెలంగాణకు హరితహారం కార్యక్రమం మంచి సత్ఫలితాలను ఇచ్చింది. 24 శాతంగా ఉన్న అడవులను 33 శాతానికి తీసుకుపోయే ప్రయత్నంలో హరితహారం కార్యక్రమం ఎంతో తోడ్పాటును అందించింది. హరితహారం అమలుతో ఈ ఎనిమిదేండ్ల కాలంలో 8.2 శాతం గ్రీనరీని పెంపొందించుకోగలిగాం. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, పట్టుదల వల్లే సాధ్యమైంది. తెలంగాణ ఆకుపచ్చగా మారింది. అయితే తాజాగా విడుదలైన పర్యావరణ పరిరక్షణ పనితీరు సూచీ(ఎన్విరాన్‌మెంటల్ పెర్ఫామెన్స్ ఇండెక్స్-ఈపీఐ)లో భారత్ అట్టడగున నిలిచింది. 180 దేశాలపై చేసిన సర్వేలో మనదేశం చివరి స్థానంలో ఉన్నది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. పర్యావరణ పరిరక్షణ సూచీలో భారత్ అట్టడుగున నిలవడంపై సీరియస్‌గా ఆత్మ పరిశీలన చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు, కేంద్రం ఆదర్శంగా తీసుకొని అమలు చేయాలని సూచించారు. మన భవిష్యత్ తరాలను నిరాశపరచొద్దు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## డ్రగ్స్ అమ్ముతున్న వారిపట్టివేత

యాదాద్రి భువనగిరి,జూన్9:గోవా నుంచి డ్రగ్స్ తెచ్చి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లో సరఫరా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్ విక్రయిస్తున్న మహిళతోపాటు కొనుగోలు చేసిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.లక్షా 6వేల విలువైన డ్రగ్స్, రెండు కార్లు, రూ.60వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్‌లోని ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ నారాయణరెడ్డి గురువారం వివరాలు వెల్లడించారు. మణిపూర్ రాష్ట్రం చందల్ జిల్లాకు చెందిన దయానా లెచాంగో చారవ్ తన భర్త ఉచే జస్టస్‌తో కలిసి గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సరఫరా చేస్తుంది.



# నైరుతి రుతుపవనాల్లో జాప్యమేమీ లేదు

## మరో రెండురోజుల్లో పురోగమిస్తాయి

## ఐఎండి అధికారుల వెల్లడి: మేఘాలయలో కుండపోత వర్షాలు

న్యూఢిల్లీ,జూన్9: నైరుతి రుతుపవనాల్లో జాప్యమేమీ లేదని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఇప్పటికే కేరళలోకి ప్రవేశించాయని, మహారాష్ట్ర సహా కర్ణాటక, తమిళనాడుల్లో మరో రెండు రోజుల్లో పురోగతి కనిపిస్తుందని, వర్షాలు కురుస్తాయని తెలిపారు ఐఎండీ శాస్త్రవేత్త ఆర్ కే. జేనామణి.
నైరుతి రుతుపవనాలు సాధారణంగానే పురోగమిస్తున్నాయని, రాబోయే రెండు రోజుల్లో మహారాష్ట్రను తాకుతాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మే 31- జూన్- 7 మధ్య దక్షిణ, మధ్య అరేబియా మహాసముద్రం, కేరళ మొత్తం సహా కర్ణాటక, తమిళనాడుల్లోని కొన్ని ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించాయని ఐఎండీ సీనియర్? శాస్త్రవేత్త ఆర్‌కే. జేనామణి తెలిపారు. ఇదే సమయంలో ఈశాన్య భారతదేశం మొత్తం మంచి వర్షపాతం నమోదైందని స్పష్టం చేశారు. రుతుపవనాల రాకలో ఎలాంటి జాప్యం లేదు. రాబోయే రెండు రోజుల్లో మహారాష్ట్రలోకి ప్రవేశిస్తాయి. తర్వాత రెండు రోజుల్లో ముంబయిలోనూ వర్షాలు పడొచ్చన్నారు. ఈసారి నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు బాగా కురుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో బలమైన గాలులు వీయడం, మేఘాలు దట్టంగా కమ్ముకోవడం చూస్తామని పేర్కొన్నారు. గోవా, మహారాష్ట్రల్లోని ఇతర ప్రాంతాలు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో.. రెండు రోజుల్లో రుతుపవనాల్లో పురోగతి కనిపిస్తుందని ఆయన అంచనా వేశారు. నైరుతి రుతుపవనాలు ఈసారి కాస్తముందే పలకరించాయి. సాధారణంగా జూన్ ఒకటిన కేరళలో ప్రవేశించే 'నైరుతి' మూడు రోజుల ముందుగానే వచ్చేసిందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. మే 29న కేరళను రుతుపవనాలు తాకినట్లు వాతావరణ విభాగ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. అక్కడే స్థిరంగా ఉండి 4 రోజులకు కర్ణాటక, తమిళనాడును తాకాయని పేర్కొన్నారు. ఇదిలావుంటే మేఘాలయ లోని పశ్చిమ గారో హిల్స్ ప్రాంతంలో గురువారం రెండు వేరు వేరు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణించారు. అదే కుటుంబానికి చెందిన మరో ఇద్దరు గాయపడగా వారిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సదరు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇక రాష్ట్రంలోని వరదల కారణంగా బుధవారం రాత్రి రెండున్నరేళ్ల చిన్నారి మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. రాష్ట్రంలో భారీగా పడుతున్న వర్షాలకు వరదలు పోటెత్తాయి. కాగా, భారత వాతావరణ శాఖ అధికారులు రాష్ట్రంలో ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్‌ని ప్రకటించారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఐఎండీ అధికారులు తెలిపారు.



# ఎనిమిదేళ్ల పాలనలో రైతుల కంట కన్నీరు

## కెసిఆర్ ఫామ్‌హౌజ్ పంట పన్నీరు

## కెసిఆర్ ఫామ్‌హౌజ్ ముఖ్యమంత్రి: బండి లేఖ

హైదరాబాద్,జూన్9:ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేళ్ల పాలనంతా 'రైతుల కంట కన్నీరు- కేసీఆర్ ఫామ్‌హౌస్ పంట పన్నీరు'గా మారిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్‌ను ఫామ్‌హౌస్ ముఖ్యమంత్రిగా పేర్కొంటూ ముఖ్యమంత్రికి బండి సంజయ్ మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్రం, ప్రధాని మోదీపై ఆరోపణలు ఆపాలని లేఖలో పేర్కొన్నారు. వరి సహా 14 పంటలకు కనీస మద్దతు ధరను పెంచినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రైతుబంధు నిధులు రూ. 7,500 కోట్లను రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని.. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రచారానికి, మంత్రి కేటీఆర్ విదేశీ పర్యటనకు కోట్ల నిధులు వెచ్చిస్తున్న ప్రభుత్వం రైతుబంధుకు.. రైతు రుణమాఫీకి సకాలంలో నిధులు కేటాయించకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. రైతుబంధు నిధులు సకాలంలో విడుదల చేయక పోవడంతో అధిక వడ్డీలకు రైతులు రుణాలు తీసుకుంటూ అప్పుల పాలవతున్నారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇప్పటి వరకు తెలంగాణలో రూ. 5,800 కోట్ల నిధులను జమచేసి రైతులను ఆదుకుంది. ఈ సీజన్ కోసం రూ.580 కోట్ల నిధులను విడుదల చేసిందని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

## ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు

**ఎంఐఎం అధినేత అసద్‌పై ఢిల్లీలో కేసు**

న్యూఢిల్లీ,జూన్9: ఉద్రిక్తలు పెంచేలా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీపై ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్‌లోని ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్ విభాగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అలాగే యతి నర్సింగానంద్ పేరును సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బుధవారం జరిగిన ఓ



కార్యక్రమంలో అసదుద్దీన్ ప్రసంగిస్తూ ఉద్రిక్తల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యానించారని ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు. వీరితో పాటు సోషల్ మీడియాతో విద్వేష వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సైతం ఐఎఫ్ఎస్ఓ కేసులు నమోదు చేసింది. జర్నలిస్టు సబా నఖ్వీ, హిందూ మహాసభ ఆఫీస్ బేరర్ పూజా శకున్ పాండే, రాజస్థాన్‌కు చెందిన మౌలానా ముఫ్తీ నదీమ్, అబ్దుర్ రెహ్మాన్, అనిల్ కుమార్ మీనా, గుల్జార్ అన్సారీలపై పోలీసులు కేసు నమోదు చేశారు. విద్వేషపూరిత సందేశాలను వ్యాప్తి చేయడం, వివిధ గ్రూపులను రెచ్చగొట్టడం, ప్రజల ప్రశాంతతకు విఘాతం కలిగించే పరిస్థితులను సృష్టిస్తున్నారనే ఆరోపణలతో వీరిపై కేసు నమోదు చేసినట్లు ఢిల్లీ పోలీసులు చెప్పారు. విద్వేష వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి నుపుర్ శర్మ, ఇతర సోషల్ మీడియా వినియోగదారులపై ఇదే విధమైన సెక్షన్ల కింద రెండవ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మాలావత్ పూర్ణ అరుదైన రికార్డు

నిజామాబాద్,జూన్9: మాలావత్ పూర్ణ అరుదైన ఘనత సాధించి మరోసారి చరిత్ర సృష్టించింది. ప్రపంచంలో 7 ఎత్తైన శిఖరాలను అధిరోహించి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసింది. ఈ నెల 5న ఉత్తర అమెరికాలోని డెనాలి పర్వత శిఖరం (6,190 మీటర్లు/20,310 అడుగులు) అధిరోహించడంతో ప్రపంచస్థాయి 7సమ్మిట్ చాలెంజ్‌ను పూర్తి చేసింది. ఈ ఘనత సాధించిన 'యంగెస్ట్ ఫిమేల్ ఇన్ ఇండియా'గా రికార్డు సృష్టించింది. పూర్ణ మే 18న ఇండియా నుంచి బయల్దేరి, మే 19న అలస్కాలోని ఎంకరేజ్ నగరానికి చేరుకుంది. ఈ పర్వతారోహణలో పూర్ణతోపాటు మనదేశం నుంచి మరో నలుగురు సభ్యులున్నారు.
మే 23న బేస్ క్యాంప్‌కు చేరుకున్నవారు శిఖర అధిరోహణ ప్రారంభించి, ఈనెల 5న లక్ష్యాన్ని చేరుకున్నారు. ఈ విషయాన్ని ఆమె కోచ్ శేఖర్ బాబు ధ్రువీకరించారు. శిఖరం నుంచి కిందికి వస్తూ పూర్ణ శాటిలైట్ ఫోన్ ద్వారా ఈ సమాచారాన్ని పంచుకుంది. ఈ యాత్రకు స్పాన్సర్ చేసిన ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వైవీ గోపాలకృష్ణమూర్తి, తన గురువు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్(వీఆర్ఎస్), సహకరించిన హైదరాబాద్ బీఎస్‌బీ ఫౌండేషన్ చైర్మన్ భూక్యా శోభన్‌బాబులకు పూర్ణ కృతజ్ఞతలు తెలిపింది. పూర్ణ సాహస యాత్రకు హైదరాబాద్‌కు చెందిన 'ట్రాన్సెండ్ అడ్వెంచర్స్' సంస్థ తోడ్పాటునందించింది. ప్రపంచవ్యాప్తంగా ఆమె సాహస యాత్రలను నిర్వహించేందుకు అవసరమైన లైసెన్స్‌లు ఇప్పించి, 7సమ్మిట్స్ చాలెంజ్‌ను పూర్తి చేయడంలోనూ కీలకపాత్ర పోషించింది. దెనాలి పర్వతారోహణలో పూర్ణతోపాటు అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత అజీత్ బజాజ్, ఆయన కుమార్తె దియా బజాజ్, విశాఖపట్నానికి చెందిన అన్మిష్ వర్మ కూడా ఉన్నారు. కాగా, ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న పూర్ణ 2014లో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన 'ప్రపంచంలోని అతి పిన్న వయస్కురాలు'గా చరిత్ర సృష్టించింది. ఆమె ఇప్పటివరకు ఎవరెస్ట్, ఆఫ్రికాలోని కిలిమంజారో, యూరప్‌లోని ఎల్‌బ్రస్, దక్షిణ అమెరికాలోని అకోన్‌కాగస్, ఓసెనియాలోని కాంట్రెన్జ్ పిరమిడ్, అంటార్కిటికాలోని విన్సన్, తాజాగా ఉత్తర అమెరికాలోని దెనాలి శిఖరాలను అధిరోహించింది. దక్షిణ భారతదేశం నుంచి ఈ 7సమ్మిట్ ఘనతను సాధించిన మొదటి యువతి పూర్ణ కావడం విశేషం.



## దుర్గాదేవి ఆలయ పున:ప్రతిష్ఠ విజయవంతం

**కథలాపూర్ జూన్ 09 (ప్రజామంటలు):** దుర్గాదేవి అమ్మవారి ఉదయం 4:23 నిమిషాలకు భక్తుల మధ్య ఆలయంలో ప్రతిష్టించడం జరిగింది. అన్నదాన దాత పడిగేలా శ్రీవాస్-లత ల సహకారంతో 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమము విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్, మ్యున్సపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, అల్,కాలనీ వాసులు పాల్గన్నారు

## అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న బీజేపీ నాయకులపై దాడి చేసిన టిఆర్ఎస్ నాయకులు

**మానకొండూర్ జూన్ 09 (ప్రజామంటలు):** మానకొండూర్ మండలంలోని లలితాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం లలితాపూర్ గ్రామ సర్పంచ్ మర్రి కొండయ్య ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబిలతో మట్టి తవ్వించి



ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నాడనే సమాచారంతో, అక్కడికి వెళ్లి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలు ఎమ్మార్వో కు ఫోన్ చేసి వివరించడంతో, వెంటనే ఆగ్రహించిన టిఆర్ఎస్ నాయకులు లలితాపూర్ గ్రామ సర్పంచ్ మర్రి కొండయ్య మరియు వారి సోదరులు మరికొంతమంది టీఆర్ఎస్ నాయకులు కలసి బిజెపి నాయకుడు కాల్వ చిరంజీవి కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ప్రస్తుతం బాధితుడు కాల్వ చిరంజీవి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## తిమ్మాపూర్‌లో పల్లె ప్రగతి

**తిమ్మాపూర్ జూన్09 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో పల్లే ప్రకఅతి వనం లో ఎడవ రోజు భాగంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో



ఉప సర్పంచ్ బెతీ శ్రీవాస్ రెడ్డి, వర్డ్ సభ్యులు గట్టయ్య యాదవ్, కార్యదర్శి రాజశేఖరరెడ్డి, ఏ. ఎన్. ఏం విమల, అంగన్వాడీ రజిత, భూ లక్ష్మి, ఆశ వర్కర్లు సుజాత, భవానీ, పద్మ, పంచాయతీ సిబ్బంది అంజయ్య, రమేష్, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## మహ్మదాపూర్ గ్రామాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్

**హుస్నాబాద్ జూన్ 9 (ప్రజా మండలు):** హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామ్ను, గ్రామంలోనే పల్లె ప్రకఅతి వన్ను సంద జడ్పీ చైర్మన్ రోజా రాణి శర్మ సందర్శించారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఉడ్చారు. ప్రతి గ్రామంలో మొక్కల పెంపకంతో గ్రామాలు నందనవనంగా మారాయ



న్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, సర్పంచ్ సంపత్ , ఎంపీటీసీ శ్రావణి , ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి డిపిఓ దేవిక దేవి, ఎంపీడీవో అత, పంచాయతీ కార్యదర్శి గౌస్ పాష గ్రామస్తులు పాల్గోన్నారు.

## తుమ్మేనాలలో గడప గడపకు బీజేపీ

**ధర్మపురి జూన్ 09 (ప్రజా మంటలు):** నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం 8 సంవత్సరాల సుపరి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సేవ, గరీబ్ కళ్యాణ్ కార్యక్రమంలో బాగంగా మోదీ గారి పాలనలో సాధించిన విజయాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయడం కోసం ధర్మపురి మండలం, తుమ్మెనాల గ్రామంలో ప్రారంభం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమము లో జిల్లా ఇంచార్జీ నెలిగి చెంద్రశేకర్.ఎయోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజయ్య బీజేపీ మండల అధ్యక్షులు సంగేపు గంగారాం .ఎంపీటీసీ అకుబత్తీ తిరుపతి.మండల ప్రధాన కార్యదర్శి కోరుట్ల మల్లికార్జున్. ఉప సర్పంచ్ అప్పల మల్లేష్.సీయర్ నాయకులు నలమాసు వైకుంఠం. జిల్లా దళిత మోర్చా కోశాధికారి వెలుగు గంగాధర్. యువమోర్చ అధ్యక్షులు నార్ల విజయ్ కుమార్.దళిత మోర్చ అధ్యక్షులు కడారి గంగాధర్ ఉపాధ్యక్షులు నేరెళ్ల రామన్న. అరుగుల మల్కన్న. మైదం మల్లేశం. రాయిల్ల రవి. బత్తినీ రాజన్న. బైరి సత్తన్న.తాంద్ర విజయ్.కొడిగంటి కిరణ్ సళ్ళ తిరుపతి.సేకెల్లి సిద్దు.బండారి మహేష్.వెల్మల మహేష్. తదితరులు పాల్గన్నారు

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

### జిల్లా ఎస్పీ సింధు శర్మ

**జగిత్యాల జూన్ 9(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ



చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు అయ్యేలా చూడాలు మరియు సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకుంటూ నేర విచారణలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కన్విక్షన్ రేటు పెంచాలు, జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్థాక ట్రాఫిక్ ట్రైంగ్ ఇన్టిట్యూట్ లో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడాకి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారాకి మరింత చొరవ చూపాలు సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దఅష్టి సారించి వెంటనే వాటి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలు అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు ప చేయాలన్నారు. ఎ స్సీ /ఎస్ టీ కేస్ లపై ప్రత్యేక దఅష్టి సారించాలు, పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలు ఆదేశించారు. జిల్లా లో మిస్సింగ్ అయన మహిళలు, చిన్న పిల్లలు కేసులపై ప్రత్యేక దఅష్టి సారించి వెంటనే వాటి ట్రేస్ చేయాలు సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలు సూచించారు.

ఈ సందర్భంగా విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ ఉత్తమ ప్రతిభను కనబరిచిన 64 మ%శ% ది అధికారులకు మరియు సిబ్బందికి యస్.పి ప్రశంశ పత్రం అందజేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ రూపేష్ ఐపీఎస్ , డీఎస్పీలు ప్రకాష్, రవీంద్ర రెడ్డి , రవీంద్ర కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీవాస్, డీసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, మరియు సి.ఐ లు రాజశేఖర్ రాజు, కిషోర్, రమణమూర్తి,శ్రీను, డీసీఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది పాల్గోన్నారు.

# సి.ఎమ్.ఆర్.హాస్పిటల్ సేవలు అమోఘం

### ఆరోగ్యమే మహాభాగ్యంలో ప్రజలకు విశిష్ట సేవలు

**బోయినపల్లి జూన్ 9(ప్రజా మంటలు):** బీ సి.ఎమ్.ఆర్.హాస్పిటల్ యాజమాన్యం సేవలు అమోఘంము, ప్రజలకు నిరంతరం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి నీరు పేదలు మధ్యతరగతి ప్రజలకు అనుభవజ్ఞులైన స్పెషాలిటీ వైద్యులచే చెకప్‌లు చేసి మందులు ఉచితంగా అందజేస్తున్నారు

రొగులు తెలిపారు. మేడ్చల్ జిల్లా మేడ్చల్ రోడ్డులో గల కండ్లకోయలో 350 పడకల హాస్పిటల్ కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కుటుంబ సభ్యులు నెల కోల్పి అందులో జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ, స్త్రీలు విభాగం,పిల్లల విభాగం,అర్థోపెడిక్స్, శ్వాస కోశ వ్యాధులు, చర్మవ్యాధులు,కంటి సమస్యలు,చెవి,ముక్కు,గొంతు తదితర అలాగే ఓపి,ఐపి సేవలు కూడా అందిస్తున్న సిఎమ్ఆర్ హాస్పిటల్ వారు ఏ ప్రాంతమైన,ఎక్కడైనా సరే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలచేత మన్ననలు అందుకుంటుంది.

అందులో భాగంగా బోయిన్ పల్లి చిన్న తోకట ప్రాంతం లో రాష్ట్ర ముదిరాజ్ సంఘం నేత అశోక్ కుమార్ ముదిరాజ్, సీయర్ టీఆర్ఎస్ నేత, మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రియ శిష్యుడు పి.అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో లో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ శిబిరంలో సిఎమ్ఆర్ హాస్పిటల్ వారు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రణీత్, డాక్టర్ సిరిచందన, డాక్టర్ అక్షయ తదితర వైద్య సిబ్బందితో ఉచితంగా మెడికల్ చెకప్,బిపి, షుగర్,తదితర చెకప్ లు చేసి మందులు అందించడం జరిగింది. వందమందికిపైగా ఈ శిబిరంలో వైద్య సదుపాయాలు పొందారు.

రేపు కూడా ఈ ఉచిత వైద్య శిబిరం కొనసాగుతోందు సిఎమ్ఆర్ హాస్పిటల్ పిఆర్వో దుర్గా ప్రసాద్ రెడ్డి తెలిపారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో అశోక్ ముదిరాజ్, అరుణ్ యాదవ్,దుర్గా ప్రసాద్ రెడ్డి మీడియా ప్రతిధులతో మాట్లాడారు.

# మీడియా విలువలను మరింత పెంచండి

### వాస్తవాలను ప్రజలకు చేర్చండి అత్రికలను కోరిన ఐఏఎస్‌కు ఎంపికైన శరత్

**జగిత్యాల, జూన్ 9(ప్రజా మంటలు):** ప్రజాస్వామ్యాకి పత్రికరంగం



నాలుగో స్తంభం వంటిదు మీడియా కఅషితో సమాజాకి మేలుజరుగుతోందు ఐఏఎస్ కు ఎంపికైన శరత్ నాయక్ అన్నారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శరత్‌ను పుషగుచ్ఛముతో ఆహ్వాంచి శాలువాతో ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో పత్రికా రంగం పాత్ర ఎంతో గొప్పదన్నారు.

ప్రజలకు ప్రభుత్వాకి మధ్య వారధుల వలె పుచేస్తూ ప్రజలకు వాస్తవాలను చేరవేస్తున్నారన్నారు. అందుకే మీడియా విలువలు ఎంతో గొప్పమ అందుకే మిమ్మల్ని కోరేది మీడియా విలువలను మరింతగా పెంచాలు అన్నారు. వాస్తవాలను మాత్రమే ప్రజలకు చెప్పాలు, విషయ్ని ఒకటికి పదిసార్లు పరిశీలించి వాస్తవాలను గుర్తించి ప్రజలకు చెప్పాలు శరత్ కోరారు. అనంతరం ప్రెస్ క్లబ్ అద్యక్షులు చీటి శ్రీవాసరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఒక ఉన్నత లక్ష్యాన్ని సాధించి ఐఏఎస్ గా ఎంపికైన శరత్ నాయక్ నేటి యువతకు ఆదర్శమన్నారు. శరత్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువును కొనసాగించాలు కోరారు. శరత్ ఐఏఎస్ కు ఎంపికై జగిత్యాల జిల్లా ఖ్యాతి జాతికి చాటాడు, అభినందుయుడు కొయాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ విలేకరులు పాల్గోన్నారు.

### ఎస్సీ వర్గీకరణ కోరకు జూలై 2,3 తేదీల్లో సడక్ బంద్,

# రహదారుల దిగ్బంధం: మంద కృష్ణ మాదిగ

**జనగామ జూన్ 9 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ కోరకు జూలై 2,3 తేదీల్లో హైదరాబాద్‌లో సడక్ బంద్, రహదారుల దిగ్బంధం చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కఅష్ణ మాదిగ



తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అధ్వర్యంలో మాదిగ మహా సంగ్రామ పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గు మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బిజెపి తీవ్ర జాప్యం చేస్తోందు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందు, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేపడతాము చెప్పిన బిజెపి కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జాతి సమస్య పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందు ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో దళితులు తీవ్రంగా నష్టపోతుందు ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యమం ఆపేది లేదు తేల్చి చెప్పారు. ప్రతి దళిత బిడ్డ పాదయాత్రలో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందు పిలుపు ఇచ్చారు. జూలై 23 న హైదరాబాదులో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జనగామ జిల్లా నుండి రాగల్ల ఉపేందర్ సారధ్యంలో కొనసాగుతున్న ఈ పాదయాత్ర 20 రోజుల పాటు ప్రతి ఒక్కరు ఆదరించాలు కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ మల్లేష్, చెప్పాల ప్రసాద్, కందగట్ల విజయ్, పైసా రాజశేఖర్, తాళ్లపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గోన్నారు. తొలుత సురేష్ మహాజన్ బఅందం కళాప్రదర్శనలు ఇచ్చారు

# ఘనంగా బోనాల పండుగ

**గొల్లపల్లి జూన్ 9 (ప్రజా మంటలు):** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్. ఏం.కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కొప్పుల స్నేహాలత ముదిరాజ్ ల కుల దేవత పెద్దమ్మ తల్లి



పట్నాలు, బోనాల పండుగకు హాజరు కాగా పెద్ద ఎత్తున డప్పు చప్పులతో, డవతు వాళ్ల ఆటలతో స్వాగతం తెలిపారు. తదనంతరం పెద్దమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకు , రానున్న రోజుల్లో వర్షాలు పడి పాడిపంటలు బాగుండాలు , అలాగే ధర్మపురి నియోజకవర్గ ప్రజలు శుఖ సంతోషాలతో ఉండాలు అమ్మ వారి కోరుకున్నారు.. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మరియు ముది రాజ్ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు బోయపోతు గంగాధర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కొగిలాల గంగరాజం, కుల పెద్దలు సంకటి రాజయ్య, అన్నమే ప్రభాకర్, బమ్మనమే హన్మంత్, జిట్టమే గంగాధర్, అన్నమే శంకర్, బోయపోతు జలందర్, రాజశేఖర్, తుకి సాగర్, నిమ్మ లక్ష్మణ్, మరియు కులసంఘ నాయకులు, టి ర్ స్ యూత్ మండల ఉపాధ్యక్షుడు సల్లూరి శోభన్ గౌడ్, టి ర్ స్ వి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల వినయ్, మరియు మహిళలు పాల్గోన్నారు.



తరిగొప్పుల మండలంలో పలు గ్రామంలో స్మశాన వాటికలు, మిషన్ భగీరథ, నీటి కులాయి ఏర్పాటు చేయాలు మిషన్ భగీరథ ఇంట్రా డిఈ అల్ మండలంలో స్మశాన వాటిక లను సందర్శించి సర్పంచులకు కార్యదర్శులకు పల్లె ప్రగతి లో కుళాయిల బిగింపు ఏర్పాటు చేయాలు ఆదేశించారు.

## పత్తి, కంది పంటలను ప్రోత్సహించాలి – కరపత్ర ఆవిష్కరణ

**జనగామ జూన్ 9 (ప్రజామంటలు):** అధిక లాభాలు ఇచ్చే పత్తి,కంది పంటలను రైతులు అధికంగా చేపట్టేందుకు ప్రోత్సహించాలు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు కమిషనర్, వ్యవసాయ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు పత్తి పంట సాగు పై ప్రచురించిన పోస్టర్లను, బుక్ లెట్ లను, కరపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్తి, కంది పంటలను సాగు చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలు పోస్టర్లతో, కరపత్రాలతో, బుక్లెట్ లతో విస్తఅత ప్రచారం చేస్తూ అవగాహన పరచాలు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ఇతర వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉత్తమ విద్య

### - డి ఈఓ జగన్మోహన్ రెడ్డి

**జగిత్యాల జూన్ 9 (ప్రజా మంటలు):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉత్తమ విద్య బోధన లభిస్తుందు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలు జిల్లా విద్యాధికారి డా.బి. జగన్మోహన్ రెడ్డి అన్నారు, స్థాక ఓల్డ్ హై స్కూల్‌లో బడి బాట కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి ద్విభాషా విధానంలో పుస్తకాలు ముద్రించబడినమ, ఆంగ్లంలో



ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చామన్నారు మంచి ఫలితాలతో పూర్తి సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలను సిద్ధం చేస్తున్నామన్నారు, జిల్లాలో 274 పాఠశాలలు మొదటి విడత మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపిక చేసి అభివఅద్ధి చేస్తామన్నారు మలి విడతలో మిగతా పాఠశాలలను అభివఅద్ధి చేస్తామన్నారు ప్రభుత్వ పాఠశాల బలోపేతాకి తల్లిదండ్రులు సమాజం చేయూతువ్వాలి అన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలు మరొకసారి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయిపల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య, తీగల శ్రీవాస్, విద్యా దేవి, పద్మ తదితరులు పాల్గన్నారు



రావణ లంక హీరో బండిపల్లి క్రిష్ని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు చిర్ర వీరస్వామి .

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

### - వైస్ ఎంపిపి కిరణ్ రావు

**కథలాపూర్ జూన్ 09 (ప్రజామంటలు):** బడి ఈడు పిల్లలందరినీ తప్పుసరిగా బడిలో చేర్పించాలు వైస్ ఎంపిపి కిరణ్ రావు అన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించుటలో భాగంగా గురువారం గ్రామంలో వాడల్లో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లలోపు పిల్లలందరూ తప్పుసరిగా చదువుకోవాలు సూచించారు.

విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ తమ పిల్లలను బడిలో చేర్పించాలు



తల్లిదండ్రులను కోరారు. అంతేకాకుండా దివ్యాంగులైన పిల్లల కోసం భవిత కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందు ప్రత్యేక అవసరాలుగల పిల్లలను వాటిలో చేర్పించాలు పేర్కొన్నారు. బడి బయట ఉన్న ఒకరి, ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్న వారి గుర్తించి, వారి పాఠశాలల్లో చేర్పించాలు తల్లిదండ్రులకు సూచించారు.

కార్యక్రమంలో సెక్రెటరీ నారాయణ రెడ్డి, కరొబార్ సాగర్, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.





## సిహెచ్ కొండూరులో ఘనంగా ముగిసిన
# శ్రీరాజ్యలక్ష్మి సహిత నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన

నందిపేట మం. సిహెచ్ కొండూరు లో నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చివరి రోజు, పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవిత దంపతులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాలతో నూతన ఆలయం ప్రతిధ్వంచింది. గత ఐదు



రోజులుగా వేలాడ మంది భక్తులతో కాలకళలాడిన కొండూరు గ్రామం, భక్తి పరవశ్యలతో నిండిపోయింది. రాజ్యలక్ష్మి సహిత నరసింహస్వామి విగ్రహాలను వేద్యమంత్రాల మధ్య ప్రతిష్టాపన జరిగినది అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీవాస్ రెడ్డి, ఏం పి జోగిపల్లి సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లాపరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్-శ్యామల దంపతులు, మ్యుసిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీవాస్, కౌన్సలర్ ఆడవల జ్యోతి, మాజీ కౌన్సలర్లు ఆడవల లక్ష్మణ్, అయిండ్ల శ్రీవాస్, రోషం సిమా హీరో బాలు తదితరులు పాల్గొన్నారు. గత ఐదురోజులుగా, హరికథ, నవీపేట మండలం, అభంగపట్నం చిందు బాగోతుల యాక్షగానాలతో పాటు భక్తుల మంత్ర పారాయణాలతో ఈ ప్రాంతం అంతా భక్తి పారవశ్యలతో నిండిపోయింది.





# విలువైన మంచినీరు రోడ్డు పాలు
## పట్టించుకోని జలమండలి అధికారులు
### నీరు అందక బస్తీ వాసుల తిప్పలు

**సికింద్రాబాద్, జూన్ 09 ( ప్రజామంటలు):** సిటీలో ఓ వైపు చుక్క నీరు లేక కొన్ని బస్తీలు అల్లాడుతుంటే, మరికొన్ని చోట్ల సంబందిత జలమండలి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విలువైన మంచినీరు వఅథాగా పోతుంది. బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ ఉప్పులమ్మ ఆలయం నుంచి మేకలమండి మహాంకాళి ఆలయంవరకు ఉన్న ప్రధాన రోడ్డును ఇటీవల కొత్తగా నిర్మిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కొన్ని చోట్ల మంచినీటి పైప్ లైన్లు ధ్వంసం అయ్యాయి. అయితే పైప్ లైన్లకు సత్వరమే మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో రోజు విడిచి రోజు వచ్చే తాగునీరు గంటల తరబడిగా వఅథాగా రోడ్డు పాలవుతోంది. వారాల తరబడిగా ఇలా మంచినీరు వఅథాగా పోతున్న సంబందిత జలమండలి సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం లేదు స్థాకి బస్తీ వాసులు వాపోతున్నారు. వాటర్ లీకేజీలతో తమకు నీరు సక్రమంగా రావడం లేదు వారు చెబుతున్నారు. పైపుల లీకేజీల వలన మంచినీరు కలుషితమై తాము రోగాల బారిన పడే ప్రమాదం ఉందు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విశ్వనగరంలో మంచినీరు రోజుల తరబడి వేస్ట్ గా పోవడం ఏమిటు పలువురు ప్రశ్నిస్తున్నారు.

## జిల్లా గ్రంథాలయానికి స్టడీ చేర్స్, రైటింగ్ ఫాడ్స్,కూలర్స్ పంపిణీ చేసిన చైర్మన్, జిల్లా కలెక్టర్

**జగిత్యాల జూన్ 9 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న స్టూడెంట్స్ కు స్టడీ చేర్స్, రైటింగ్ ప్యాడుస్, కూలర్స్ జిల్లా కలెక్టర్ జి.రవి సౌజన్యంతో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ డా.గొల్లపల్లి చంద్రశేకర్ గౌడ్ గారితో పంపిణీ చేయడం జరిగింది. కలెక్టర్ జి.రవి



మాట్లాడుతూ, పిల్లలు కష్టపడి చదువు కోవాలు, లక్ష సాధన కోసమే కష్టం పడాలు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలు,దాని కావాల్సిన ఏర్పాట్లు గ్రంథాలయంలో ఉన్నాయి అు కలెక్టర్ అన్నారు.

చైర్మన్ డా. చంద్రశేకర్ మాట్లాడుతూ, మనం ఇప్పటి వరకు ప్రతి మండలంలో స్టడీ చైర్స్, ప్యాడ్స్,కావాల్సిన బుక్స్ మెటీరియల్స్ తేప్పించు కోవడం జరిగింది.ఇంకా ఏమైనా మీకు అవసరమైతే మీరు ఇండెంట్ ద్వారా రాసి ఇవ్వండి. బుక్స్ తెప్పిస్తాను అు అన్నారు. మీరు ఒక్క సంవత్సరం కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతి తీసుకురావాలు కోరుకుంటున్నాను. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మాధురి మేడం , జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సరిత మేడం , గ్రంథాలయ సభ్యులు మారంపల్లి బాబు , గ్రంథాలయం అధికారులు, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.






## షారుక్ ఖాన్‌తో నయనతార

మాస్ డైరెక్టర్‌గా అట్లీకి కోలీవుడ్‌లో మంచి పేరుంది. అట్లీ-విజయ్ కాంబినేషన్‌లో వచ్చిన తెరి, మెర్సల్, బిగిల్ సినిమాలు ఎంతటి ఘన విజయం సాధించాయో మనందరికీ తెలిసిందే! తెలుగులోనూ ఈ సినిమాలు మంచి కలెక్షన్లు రాబట్టాయి. ఈ దర్శకుడు ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్‌తో సినిమా చేస్తున్నాడు. ఈ మూవీలో నయనతార కథానాయికగా నటిస్తుండగా సన్యా మల్హోత్రా, సునీల్ గ్రోవర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కానుంది.

అయితే ఈ సినిమాకు జవాన్ అన్న టైటిల్‌ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు జవాన్ టీజర్ కూడా రెడీ అయిందని, దీని నిడివి ఒక నిమిషం 34 సెకన్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ‘చిన్నకళ్ళతో పెద్ద చూపు చూడాలి కాని.. పెద్ద కళ్ళతో చిన్న చూపు చూడకూడదు’..

ఫలితంతో సంబంధంలేకుండా ప్రేక్షకులకు కొత్త కథలను చూపించాలనుకునే అతికొద్ది మంది నటులలో నాని ఒకడు. ఈయన నుంచి సినిమా వస్తుందంటే అభిమానులేే కాదు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. రొటీన్‌కు భిన్నంగా




కథలను ఎంచుకుంటూ మినిమమ్ గ్యారెంటీ హీరోగా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈయన హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం ‘అంటే సుందరానికీ’. ‘బ్రోచేవారెవరురా’ ఫేం వివేక్ ఆత్రేయా దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంపై ప్రేక్షకులలో మొదటి నుంచి భారి అంచనాలు ఉన్నాయి. చిత్రం నుంచి విడుదలై ప్రచార చిత్రాలు టీజర్ ప్రేక్షకులలో అంచనాలను రెట్టింపు చేశాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్రబృందం తరచూ ఒక అప్‌డేట్‌తో ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా మేకర్స్ ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ‘నాకు పెద్ద కోరికలేం లేవండి.. నేను కూడా ఒక సారి అమెరికాకు వెళ్ళి అక్కడున్న ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి.. నేను కాలీఫోర్నియాలో ఉన్నాను ఇక్కడ వర్షాలేంట్రాబాబు ఓ మై గాడ్ అని ఒక్కసారి మాట్లాడితే చాలండి.. స్టైలిష్‌గా’ అంటూ నాని పలికే సంభాషణలు తన డ్రీమ్ ఏంటో తెలుపుతుంది. అమెరికా వెళ్ళాలని నాని ఇంట్లో అడుగగా ‘అస్సలు ఒప్పుకోను.. అసలు విశ్వనాథ శాస్త్రీగారి మనవడు, ఉన్న ఒక్కగానోక్క వంశోద్ధారకుడు సముద్రాలేలా దాటుతాడు’ అంటూ నరేశ్ డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ‘నా జీవితానికి మా నాన్న, బామ్మ వీళ్ళందరు సరిపోరన్నట్టు ఈ లిస్ట్‌లోకి కొత్త క్యాండెట్ వచ్చింది’ అంటూ నజ్రియా పరిచయమవుతుంది. ‘కార్లా.. వరల్డ్స్ ఫస్ట్ ఫీమేల్ ఫోటోగ్రాఫర్ తను ఫస్ట్ తీసిన ఫోటో ఎక్కడో తెలుసా.. అందుకే నా పెళ్ళి అక్కడే చేసుకుందామనుకుంటున్నా’ అంటూ నజ్రియా డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ట్రైలర్ మధ్యలో ‘చిన్నకళ్ళతో పెద్ద చూపు చూడాలి కాని.. పెద్ద కళ్ళతో చిన్న చూపు చూడకూడదు’ అంటూ పృథ్వీ చెప్పే డైలాగ్ హాస్యాస్పదంగా ఉన్నాయి. ఇటీవలే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో నానికి జోడీగా నజ్రియా హీరోయిన్‌గా నటించింది. నజ్రియా తెలుగులో నటించిన మొదటి చిత్రం ఇదే కావడం విశేషం.

ఈ చిత్రంలో నాని బ్రహ్మణుడి పాత్రలో నటించగా, నజ్రియా క్రిస్టియన్ అమ్మాయిగా నటించింది. మైత్రీ సంస్థ నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం అందించాడు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




## ఏడు రోజుల్లో జరిగిన కథ

ప్రముఖ దర్శక, నిర్మాత ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ‘7డేస్ 6నైట్స్’. సుమంత్ అశ్విన్ హీరోగా నటిస్తూ రజనీకాంత్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మెహర్ చాహల్ నాయిక. నిర్మాణానంతర పనులను పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు. దర్శకుడు ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ ‘యూత్‌ఫుల్ కంటెంట్‌తో.. యూత్‌కు నచ్చే అంశాలతో రూపొందిస్తున్న చిత్రమిది. ఏడు రోజుల్లో కొందరు యువతీయువకుల జీవితాల్లో ఏం జరిగిందన్నది ఆసక్తిని పంచుతుంది. కొత్త కథలతో ప్రేక్షకుల్ని అలరించాలన్న లక్ష్యంతో ఇలాంటి చిత్రాలు తెరకెక్కిస్తున్నాను. ఈ చిత్రం తప్పకుండా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది’ అన్నారు. సంగీతం: సమర్థ్ గొల్లపూడి, కో-ప్రొడ్యూసర్స్: జె.శ్రీనివాస రాజు, మంతెన రాము.

# రామ్ చరణ్ అంటే క్రష్: బాలీవుడ్ హీరోయిన్

మాజీ ప్రపంచ సుందరి, నటి మానుషి చిల్లర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తనకు రామ్ చరణ్ అంటే క్రష్ అని అతడితో డేట్‌కు వెళ్లానంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన కామెంట్స్ హాట్‌టాపిక్‌గా నిలిచాయి. మానుషి బాలీవుడ్‌లో తొలిసారిగా



నటించిన చిత్రం ‘పృథ్వీరాజ్’. ఈ మూవీలో అక్షయ్ కుమార్ సరసన ఆమె నటించింది. ఈ సినిమా రేపు(జూన్ 3న) థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది. ఈ సందర్భంగా ఆమెకు.. ఫేవరెట్ హీరో ఎవరు? నెక్ట్స్ మూవీ ఏ హీరోతో చేయాలనుకుంటున్నారు? వంటి ప్రశ్నలు ఎదురయ్యాయి. వీటిపై ఆమె స్పందిస్తూ.. రామ్ చరణ్‌తో వర్క్ చేయాలని ఉందని, ఆర్ఆర్ఆర్ చూశాక చరణ్‌కు ఫ్యాన్ అయిపోయానని చెప్పింది. ఇక మరో ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో మీరు ఏ హీరోతో డేటింగ్‌కు వేల్లాలనుకుంటున్నారు? అని అడగ్గా.. రామ్ చరణ్ అని సమాధానం ఇచ్చింది. ఇక అతడికి పెళ్లి అయిపోయింది కదా అని చెప్పడంతో.. పెళ్లి కాకపోయి ఉంటే డేట్‌కి వెళ్దామా అని చరణ్‌ను తానే స్వయంగా అడిగేదాన్ని అని చెప్పింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com